/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
19-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 225
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, శనివారం, తిథి : తదియ సా.10.19 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, తె:01.47 వరకు, వర్జ్యం: ఉ.11.05-12.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.45 వరకు




వివరాలు... 2లో

## జాబిల్లిపై తొలి ఫొటోలు..

చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్

జాబిల్లిపై ల్యాండర్ తీసిన తొలి ఫొటోలను షేర్ చేసిన ఇస్రో



## మళ్లీ వైసీపీ వస్తే..

# గోచీ కూడా మిగలదు

'భవిష్యత్తు గ్యారంటీ' యాత్రలో కోనసీమ జిల్లాలో మూడోరోజు చంద్రబాబు పర్యటన



వైసీపీవి దొంగ సర్వేలు..

వారికి 14 శాతం ఓట్లు కూడా రావు..!

సమర్థ నాయకత్వంతోనే పేదలకు లబ్ది

ప్రణాళికా బద్ధంగా పని చేస్తేనే అభివృద్ధి

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ మాత్రమే

నిజాలు మాట్లాడితే పవన్‌పైనా విరుచుకుపడుతున్నారు

టీడీపీ అధినేత చంద్రబాబు

**కర్ర ఉంటే పులి పారిపోతుందా?: చంద్రబాబు**

**అమలాపురం, ఆగస్టు 18 (మనం న్యూస్):** వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే గోచీ కూడా మిగలదని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు. పేదలను దోచుకునే ముఖ్యమంత్రి జగన్.. అధికారంలోకి రావడం కోసం తల్లి, చెల్లిని కూడా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. 'భవిష్యత్తు గ్యారంటీ' యాత్రలో భాగంగా కోనసీమ జిల్లాలో మూడోరోజు చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా అమలాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైసీపీ పాలన తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'దేశంలోనే ధనిక సీఎం.. ఈ సైకో జగన్. ఆయన రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. ఈ క్యాన్సర్ గడ్డను వదిలించుకోవాల్సిన అవసరం అందరిపై ఉంది. ప్రజలు ఏమారితే రాష్ట్రమే నాశనమైపోతుంది. వైసీపీను చిత్తుచిత్తుగా ఓడించాల్సిన అవసరం ..మిగతా 2లో



## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

భవిష్యత్తులో యువతకు గొప్ప అవకాశాలు

కేంద్ర మంత్రి జనరల్ వీకే సింగ్ భారత్

**తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్:** 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుందని రోడ్డు రవాణా, విమానయాన శాఖా సహాయ మంత్రి జనరల్ వీకే సింగ్ వెల్లడించారు. దీనికి 2015నాటి నుంచే బీజం పడిందని తెలిపారు. వేలూరులోని విఐటి యూనివర్సిటీ 38వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 162దేశాలు మన దేశానికి పెట్టుబడులతో వస్తున్నాయన్నారు. 62 విభిన్న రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. ఈకారణంగా యువతకు భవిష్యత్తులో గొప్ప అవకాశాలు రానున్నాయని తెలిపారు. నేటి విద్యార్థులే దేశ గమ్యానికి పునాదులు కావాలని సూచించారు. విద్యార్థులు విజయాలు అందిపుచ్చుకునేందుకు అనుకూలమైన పుస్తకాలను చదవాలని తెలిపారు. విద్యలోనూ కేంద్ర సమూల మార్పులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. వైద్య విద్యారంగంలో మెడికల్ కళాశాలలను విస్తృతంగా తీసుకుని వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి మంచి ..మిగతా 5లో

## సమష్టితత్వం చాలా విలువైనది

ప్రజాస్వామిక వ్యవస్థకు పంచాయితీలే పట్టుగొమ్మలు

జిల్లాల అభివృద్ధిలో పంచాయితీ సభ్యులే కీలకం

పంచాయితీ పరిషత్ సమావేశంలో ప్రధాని మోడీ

2

## 'హెల్త్ ఎమర్జెన్సీ'ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి

2



## రాజ్యసభలో అంతా కోటీశ్వరులే

బిలియనీర్లు 12 శాతం మంది ఉన్నట్లు లెక్క

ఏపీ, తెలంగాణ నుంచి పలువురు కోటీశ్వరులు

తెలుగు రాష్ట్రాల్లో.. 18మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.9వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 :** పెద్దల సభలో బిలియనీర్లు 12 శాతం మంది ఉన్నారు. ఈ జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలే అగ్రస్థానంలో ..మిగతా 2లో



## జల విలయాన్ని 'రాష్ట్ర విపత్తు'గా ప్రకటిస్తున్నా..

భారీ వర్షాలతో రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు

కేంద్రం ఆదుకోవాలి

హిమాచల్ సీఎం

**సిమ్లా, ఆగస్టు 18 :** భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజా జల విలయాన్ని 'రాష్ట్ర విపత్తు'గా ప్రకటిస్తున్నట్లు ..మిగతా 2లో

## మంచిమాట

తప్పు చేసిన వారికి ఒక అవకాశం ఇవ్వు సరిదిద్దు కుంటారు. మోసం చేసిన వారికి మాత్రం ఎప్పుడూ నీ జీవితంలో చోటివ్వకు.

శుభోదయం

## బాక్సైట్ తవ్వకాలతో దోపిడీ

జగన్ రాజకీయవేత్త కాదు.. ఫక్తు వ్యాపారవేత్త

అడ్డగోలు మట్టి తవ్వకాలు ఆపాల్సిందే

జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్



**విశాఖపట్టణం, ఆగస్టు 18 (మనం న్యూస్):** బాక్సైట్ తవ్వకాలతో గిరిజనుల అస్తిత్వం దెబ్బతీసే ప్రయత్నం జరుగుతఓందని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ నాయకుడు కాదని, ఓ వ్యాపారి అని అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. అరకులో బాక్సైట్ కోసం కొండను తవ్వడానికి ఏపీ ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే, వీటిని అడ్డుకోవాలని ప్రజలు తమను కోరారన్నారు. మత్స్యకారులు గుజరాత్, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని, ఇందుకు సీఎం జగన్ కారణమంటూ మండిపడ్డారు. ఏపీ నేరాలకు నిలయంగా మారిందని, తాడేపల్లిలో నేరాల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. విశాఖపట్నంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. అరకులో బాక్సైట్ కోసం అద్భుతంగా ఉన్న కొండను తవ్వేందుకు లైసెన్సులు ఇస్తున్నారని, వీటిని అడ్డుకోవాలని గిరిజనులు తనను కోరారన్నారు. తెలంగాణలో ఇలాగే జరిగిందని, కానీ వీటికి ఓ పరిమితి ఉండేదన్నారు. ఏపీలో చూస్తే ఉత్తరాంధ్రలో భూ దోపిడీ జరుగుతుందని, లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారని వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. సీఎం జగన్ రాజకీయ నాయకుడు ..మిగతా 2లో




## పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

వరల్డ్ టూరిజం మ్యాప్‌లో ఆంధ్రరాష్ట్రాన్ని నిలపాలి: సీఎం

హయత్ ప్లేస్ హోటల్‌ను ప్రారంభించిన సీఎం జగన్

హయత్ ప్లేస్ యాజమాన్యానికి సీఎం జగన్ అభినందనలు

రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే ప్రతి సంస్థకు చేయూతనిచ్చి ప్రోత్సహిస్తాం

మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చి సహాయ, సహకారాలు అందిస్తున్నాం : సీఎం జగన్

**విజయవాడ, ఆగస్టు 18 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాము వరల్డ్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ..మిగతా 2లో



## బీజేపీలో జోష్!

ఏపీ రాజకీయాలపై బండి దృష్టి

21న అమరావతికి బండి సంజయ్

జగన్ ప్రభుత్వంపై అమీతుమీకి బీజేపీ సిద్ధం

2

## బాల్య వివాహాల నియంత్రణకు కఠినచర్యలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



2

## వైసీపీకి భారీ షాక్



2

పార్టీని వీడిన గన్నవరం నేత యార్లగడ్డ

టిడిపిలో చేరుతానని ప్రకటన

ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలోనే జగన్‌ను కలుస్తా

యార్లగడ్డ వెంకట్రావు




# మళ్లీ వైసీపీ వస్తే.. గోచీ కూడా మిగలదు

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. రాష్ట్రంలో ఇసుకాసురులు ఎక్కువయ్యారు. రుషికొండకూ గుండు కొట్టారు. తిరుమలలో పులులుంటే భక్తులకు కర్రలు ఇస్తామంటున్నారు. భక్తులు శ్రీవారిని చూడడానికి కాదు.. పులులను చంపడానికి వెళ్తున్నట్లుంది. కర్ర ఉంటే పులి పారిపోతుందా? ఇంటికో కర్ర పెట్టుకుని ముందుగా ఈ వైసీపీ దొంగలను తరిమికొట్టాలి.

**నిజాలు మాట్లాడితే పవన్‌పైనా విరుచుకుపడుతున్నారు..**

కేసులు మాఫీ చేసే వారి కోసం ఎంపీ సీటును సీఎం జగన్ అమ్ముకున్నారు. కేంద్రం మెడలు వంచుతామని చెప్పి మెడలు దించారు. పోలవరం నిధుల కోసం ఎప్పుడైనా మాట్లాడారా? కడప స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వచ్చిందా? పార్లమెంటులో ఒక్కసారైనా వైసీపీ ఎంపీలు ప్రజా సమస్యలపై మాట్లాడారా? బాబాయ్ హత్య కేసులో తమ్ముడిని కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. హత్యా రాజకీయాలు నాకు చేతకాదు.. అవి నా వారసత్వం కాదు. పవన్ నిజాలు మాట్లాడితే ఆయనపైనా విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రాస్తే మీడియాపై దాడులు చేస్తున్నారు. ఎవరూ వాస్తవాలు మాట్లాడ కూడదని జగన్ భావిస్తున్నారు. వైసీపీకు ఎక్స్‌పైరీ డేట్ వచ్చింది. జగ న్ మాదిరిగా మోసం చేయను.. చెప్పిన పని చేస్తా అని చంద్రబాబు తెలిపారు.

**వైసీపీవి దొంగ సర్వేలు..**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవి దొంగ సర్వేలు అంటూ విరుచుకుపడ్డారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన మహిళా ప్రగతి కోసం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీవి దొంగ సర్వేలు.. వచ్చే ఎన్నికలలో వైసీపీ గెలుపు కలగా జోస్యం చెప్పారు. వైసీపీకి 14 శాతం ఓట్లు కూడా రావన్న ఆయన.. మహిళలు మోసకారి జగన్‌ను సాగనంపండి అంటూ పిలుపునిచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. ప్రతీ ఇంట్లో మహిళలే.. ఆర్థిక మంత్రి.. సూపర్ సిక్స్‌లో భాగంగా మహాశక్తికి మొదటిగా ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు చంద్రబాబు.. 1996 తుపాను సమయంలో కోనసీమ ప్రాంతం విచ్ఛిన్నమయితే.. నా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాజమహేంద్రవరం కేంద్రంగా సెక్రటేరియట్ ఏర్పాటు చేసి సమస్యలను పూర్తిగా పరిష్కరించామని గుర్తుచేసుకున్నారు. మా తల్లి పడిన కట్టెల పొయ్యి కష్టాన్ని చూసి తట్టుకోలేక ఆడ బిడ్డలను ఆదుకునే విధంగా దీపం పథకాన్ని ప్రారంభించానన్న ఆయన.. వైకుంఠపాళీ మాదిరిగా మారింది ప్రస్తుత పరిస్థితి.. నేను అభివృద్ధి చేస్తే.. వాటిని వీళ్ళు నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ఆక్వా రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై పెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలు ఓపిక పట్టండి ఆక్వా రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటించారు టీడీపీ అధినేత చంద్రబాబు.



# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఏపీని వరల్డ్ టూరిజం మ్యాప్‌లో నిలిపేందుకు ముందుకువచ్చే ప్రతి సంస్థకు చేయూతనిచ్చి ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఇంటర్నేషనల్ హోటల్స్ రావాలని కోరుకుంటున్నామని చెప్పారు. విజయవాడ గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్ను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రారంభించారు. హోటల్ ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ.. విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతటా ఇటువంటి ప్రసిద్ధిగాంచిన హోటల్స్ రావాలని, వరల్డ్ టూరిజం మ్యాప్‌లో రాష్ట్రానికి ప్రత్యేకమైన స్థానం రావాలని ఆకాంక్షించారు. అందుకోసం మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చామని, రాష్ట్రంలో హోటల్స్ స్థాపించే సంస్థలను ప్రోత్సహిస్తూ వస్తున్నామని చెప్పారు. అనంతరం హోటల్ చైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, చైర్మన్ వీరస్వామి తనయుడు కార్తీక్, ఈ ప్రాజెక్టులో మమేకమైన వారందరికీ సీఎం వైయస్ జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చాం. మంచి టూరిజం పాలసీని తీసుకునిరావడమే కాకుండా.. మంచి చైన్ హోటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తూ వచ్చాం. ఒబెరాయ్ హోటల్స్ మొదలుకొని నేడు ప్రారంభించిన హయత్ ప్లేస్ వరకు మొత్తం 11 పెద్ద పెద్ద సంస్థలు రాష్ట్రంలో వారి బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వైయస్ జగన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను వరల్డ్ టూరిజం మ్యాప్‌లో పెట్టేందుకు ప్రభుత్వ పరంగా వారికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ఇంకా నలుగురికి స్ఫూర్తిని ఇవ్వాలని, అనేక మంది పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని సీఎం వైయస్ జగన్ కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిచూపేవారందరికీ ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. పెట్టుబడులకు ఏపీని స్వర్గధామంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ ప్రోత్సాహం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఈ ప్రారంభోత్సనానికి మంత్రులు బొత్స, రోజా, తానేటి వనిత, ఉన్నతధికారులు రజత్ భార్గవ, తదితరులు హాజరయ్యారు.

# బాల్య వివాహాల నియంత్రణకు కఠినచర్యలు

- అలా చేసిన వారికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు కట్
- తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలి
- బాల్య వివాహాల నియంత్రణలో విఫలమైన అధికారులుపై చర్యలు
- ఖాజీలు, పాస్టర్లు, పురోహితులకు తగిన ఆదేశాలివ్వాలి
- స్వచ్ఛంధ సంస్థల సహకారం తీసుకోవాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



అమరావతి, ఆగస్టు 18 (మనం న్యూస్): రాష్ట్రంలో 18 ఏళ్ల లోపు బాల,బాలికలెవరికీ బాల్య వివాహాలు జరపకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.అదే విధంగా ఎక్కెడైనా బాల్య వివాహాలు జరిపినా జరిపేందుకు ప్రయత్నించినా అలాంటి కుటుంబాలకు ప్రభుత్వ ప్రధకాలు ఏమీ వర్తించవనే అవగాహన ప్రజల్లో మరీ ముఖ్యంగా తల్లిదండ్లుల్లో పెద్దఎత్తున కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. సచివాలయంలో బాల్య వివాహాల నియంత్రణకు చేపట్టనున్న ప్రచార కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో సిఎస్.జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాల నియంత్రణకు సంబంధించి నియమ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమం, సెర్ప్, విద్యా, వైద్య ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ నూతన నిబంధనల ప్రకారం వివిధ స్థాయిల్లో చైల్డ్ మ్యారేజెస్ ప్రొహిబిషన్ అధికారులను నియమించి వారికి కచ్చితమైన విధులు అధికారాలను ఇవ్వడం జరుగుతుందని వాటిని వారు ఖచ్చితంగా అమలు చేస్తూ వారి పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలను నియంత్రించుటలో విఫలమైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్.జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో సర్పంచ్ లేదా వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన బాల్య వివహాల నియంత్రణ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి వాటిలో వార్డు సెక్రటరీ, విలేజ్, వార్డు రెవెన్యూ అధికారి, ఎఎన్ఎం, మహిళా పోలీస్, స్వయం సహాయక సంఘం సభ్యురాలు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు లేదా ప్రధానోపాధ్యాయుడు,స్థానిక ఎన్జిఓలను దీనిలో సభ్యులుగా పెట్టి బాల్య వివాహాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏగ్రామంలోనైనా బాల్య వివాహం జరిగితే సంబంధిత గ్రామ, వార్డు సెక్రటరీలను బాధ్యులను చేసి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన గల కమిటీ తరచూ సమావేశమై బాల్య వివాహాలన నియంత్రణ చట్టం అమలు అందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని సిఎస్ ఆదేశించారు. వివిధ చర్చిలు, మషీదుల్లో పాస్టర్లు, ఖాజీల ఆధ్వర్యంలో వివాహాలు జరుగుతున్నాయని అలాంటి ప్రార్ధనా మందిరాల్లో బాల్య వివాహాలు జరగకుండా వారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వివిధ దేవాలయాల్లో వివాహాలు జరిపే పురోహితులు, ఆయా దేవాలయాల ఇఓలు, కళ్యాణ మండపాల ఇన్చార్జులకు బాల్య వివహాలు జరకుండా తగు సర్కులర్ ఆదేశాలు జారీ చేయాలని దేవాదాయశాఖ కమీషనర్‌ను సిఎస్ ఆదేశించారు. బాల్య వివాహాల నియంత్రణకు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కృషి చేస్తున్న వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఆయా స్థాయిలో పూర్తిగా భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్. వీడియో లింక్ ద్వారా సెర్ప్ సిఇఓ ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈసమావేశంలో స్త్రీశిశు సంక్షేమశాఖ కమీషనర్ జానకి, విద్యాశాఖ కమీషనర్ సురేశ్ కుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్య నారాయణ, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి రామకృష్ణ, న్యాయశాఖ అదనపు కార్యదర్శి వి.సునీత, బిసి సంక్షేమశాఖ డైరెక్టర్ అర్జునరావు, గ్రామ వార్డు సచివాలయాల అధికారి భావన, సమాచారశాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీలో జోష్!

అమరావతి, ఆగస్టు 18 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ బీజేపీకి సేవలు అందించేందుకు తెలంగాణ సీనియర్ నేత బండి సంజయ్ సిద్ధమయ్యారు. జగన్ ప్రభుత్వంపై అమీతుమీకి బీజేపీ సిద్ధమైంది. ఈ నెల 21న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో బండి సంజయ్ అమరావతికి రానున్నారు. ఆయన సేవలను ఏపీలో మరింత వాడుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. ఏపీలో ఓటరు నమోదు ప్రక్రియను బండి సంజయ్ సమీక్షించనున్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి హోదాలో బండి సంజయ్‌కు తెలంగాణతోపాటు ఏపీ, మహారాష్ట్ర, గోవా, ఒడిషా ఐదు రాష్ట్రాల పార్టీ తరపున ఓటర్ల జాబితా పరిశీలన బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. బండి సంజయ్‌ను తెలంగాణ అధ్యక్షుడిగా మార్చిన తర్వాత బీజేపీ అధిష్టానం ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించింది. ఏపీ ఇంఛార్జిగా ఉన్న సునీల్ దేవ్‌ధర్‌ను జాతీయ కార్యవర్గం నుంచి తొలగించారు. దీంతో ఆయనకు ఏపీ వ్యవహారాల కో ఇంచార్జ్ పదవి కూడా పోయినట్లయింది. ఇదే సమయంలో కేరళకు చెందిన కేంద్ర మంత్రి మురళీధరన్ 2018 నుంచి ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా ఉంటూనే ఇన్‌ఛార్జ్‌గా చురుగ్గానే వ్యవహరించేవారు. కొంత కాలంగా మూడు నెలలకొకసారి కూడా ఏపీకి రావడంలేదు. ఏడాదిన్నరగా ఏపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించమని పార్టీ హైకమాండ్‌ను మురళీధరన్ కోరుతున్నారని సమాచారం. బీజేపీలో గత ఎన్నికల తరువాత చేరిన కొందరి నేతల తీరు.. రాష్ట్ర పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో ఆయన తప్పుకోవాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రాల్లో ఇన్‌ఛార్జ్‌లను సహ ఇన్‌ఛార్జ్‌లని మార్చడానికి బీజేపీ అధిష్టానం కసరత్తులు చేస్తోంది. అందులో భాగంగా బండి సంజయ్ ను నియమించే అవకాశాలు ఉన్నట్లు బీజేపీ ముఖ్య నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ బీజేపీకి మైలేజీ పెంచినట్లుగా పెంచుతారని బీజేపీ నేతల ఆశాభావం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ దూకుడుతో పార్టీకి మైలేజ్ వచ్చింది. ఏపీ బీజేపీలోనూ సంజయ్‌కు ఆదరణ ఉంది. ఇదే సమయంలో పొత్తు రాజకీయం.. ఎన్నికల సమయం కావటంతో ఏపీ బాధ్యతలు అప్పగించటం ద్వారా అటు తెలంగాణ.. ఇటు ఏపీలోనూ బండి సంజయ్ నియామకం పార్టీకి మేలు చేస్తుందని బీజేపీ హైకమాండ్ లెక్కలు వేసుకుంటు న్నట్లుగా చెబుతున్నారు. ముందుగా ఆయన ఓటర్ల జాబితా అంశం పరిశీలనకు ఏపీకి వస్తూండటంతో.. తర్వాత పరిస్థితిని బట్టి ఇంచార్జ్‌గా ప్రకటిచే అవకాశం ఉంది.

## రాజ్యసభలో అంతా కోటీశ్వరులే

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. 233 స్థానాలున్న రాజ్యసభలో 225 ఎంపీలుండగా, రూ.100 కోట్లకు పైగా ఆదాయం ఉన్నట్లు ప్రకటించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11 మంది పార్లమెంటేరియన్లలో ఐదుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురు ఎంపీల్లో ముగ్గురు ఉన్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఈ జాబితాలో 18 మంది ఎంపీలు ఉండగా.. వీరి మొత్తం ఆస్తుల విలువ రూ.9,419 కోట్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం.. రూ.100 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నట్టు ప్రకటించిన ఎంపీల్లో మహారాష్ట్రలోని 19 మంది ఎంపీల్లో ముగ్గురు ఉన్నారు. ఢిల్లీ నుంచి ముగ్గురు ఎంపీల్లో ఒకరు, పంజాబ్ నుంచి ఏడుగురు ఎంపీల్లో ఇద్దరు, హర్యానా నుంచి ఐదుగురు ఎంపీల్లో ఒక్కరు, మధ్యప్రదేశ్ నుంచి 11 మంది ఎంపీల్లో ఇద్దరు ఉన్నారు. నివేదక ప్రకారం, తెలంగాణకు చెందిన మొత్తం ఏడుగురు బిలియనీర్ల మొత్తం ఆస్తి రూ.5,596 కోట్లు. ఆంధప్రదేశ్‌కు చెందిన 11 మంది ఎంపీల ఆస్తుల మొత్తం రూ.3,823 కోట్లు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 30 మంది ఎంపీలు రూ.1,941 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. రాజ్యసభలోని 225 మంది సిట్టింగ్ ఎంపీలలో 75 మంది తమపై క్రిమినల్ కేసులున్నట్లు డిక్లేర్ చేశారు. 41 మంది ఎంపీలు (సుమారు 18 శాతం) తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ప్రకటించగా, వీరిలో ఇద్దరు ఎంపీలపై సెక్షన్ 302 కింద హత్య కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాలకు సంబంధించిన క్రిమినల్ కేసులు ఉన్నవారిలో నలుగురు ఎంపీలు ఉన్నారని నివేదిక తెలిపింది. కాగా, తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లో ప్రకటించిన ఎంపీల్లో బీజేపీకి ఉన్న 85 మంది రాజ్యసభ ఎంపీల్లో 23 మంది ఎంపీలు ఉన్నారు.. కాంగ్రెస్‌కు చెందిన 30 మంది ఎంపీల్లో 12 మంది, ఏఐటీసీ నుంచి 13 మంది ఎంపీల్లో నలుగురు, ఆర్జేడీ నుంచి ఆరుగురు ఎంపీల్లో ఐదుగురు, సీపీఎం నుంచి ఐదుగురు ఎంపీల్లో నలుగురు, ఆప్ నుంచి 10 మంది ఎంపీల్లో ముగ్గురు , వైఎస్ఆర్‌సీపీ నుంచి 9 మంది ఎంపీల్లో ముగ్గురు, ఎన్‌సీపీ నుంచి ముగ్గురు రాజ్యసభ ఎంపీల్లో ఇద్దరు ఉన్నట్టు నివేదిక తెలిపింది.

## జాబిల్లిపై తొలి ఫొటోలు..

బెంగళూరు, ఆగస్టు 18 : జాబిల్లిపై పరిశోధనల కోసం రోదసిలోకి దూసుకెళ్లిన భారత వ్యోమనౌక చంద్రయాన్-3 లక్ష్యం దిశగా విజయవంతంగా పయనిస్తోంది. చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్.. జాబిల్లి ఉపరితలం ఫొటోలను తన కెమెరాలో బంధించింది. ఈ ఫొటోలను ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా షేర్ చేసింది. చంద్రయాన్-3 వ్యోమనౌకలో ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ గురువారం విడిపోయిన తర్వాత కొద్దిసేపటికే ఈ ఫొటోలను తీసినట్లు ఇస్రో వెల్లడించింది. ఇందులో జాబిల్లి ఉపరితలంపై బిలాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ బిలాల పేర్లను కూడా ఇస్రో వెల్లడించింది. ఫ్యాబ్రీ, గియార్డనో బ్రునో, హర్కేబి జే తదితర వాటి ఫొటోలను ల్యాండర్ తీసింది. ఇందులో గియార్డనో బ్రునో జాబిల్లిపై ఇటీవలే గుర్తించిన అతిపెద్ద బిలాల్లో ఒకటి. ఇక హర్కేబి జే బిలం వ్యాసం దాదాపు 43 కి.మీలు ఉన్నట్లు తెలుస్తోంది.

**మరింత చేరువైన ల్యాండర్..**

చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లికి మరింత చేరువైంది. శుక్రవారం సాయంత్రం చేపట్టిన డీబూస్టింగ్ (వేగాన్ని తగ్గించే) ప్రక్రియ విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వెల్లడించింది. ల్యాండర్ (విక్రమ్), రోవర్ (ప్రజ్ఞాన్)తో కూడిన ల్యాండర్ మాడ్యూల్ ఆరోగ్యంగానే ఉందని తెలిపింది. తాజా విన్యాసంతో ల్యాండర్ మాడ్యూల్ తన కక్ష్యను 113 కి.మీ X 157 కి.మీ తగ్గించుకుంది. రెండో బూస్టింగ్ ప్రక్రియ ఆగస్టు 20న తెల్లవారుజామున 2గంటలకు చేపట్టనున్నట్లు తెలిపింది. రెండో విన్యాసం తర్వాత ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి ఉపరితలానికి మరింత చేరువ కానుంది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 23న సాయంత్రం దక్షిణ ధ్రువంపై ల్యాండర్ కాలుమోపనుంది.

## సమష్టితత్వం చాలా విలువైనది

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : పంచాయతీలు ప్రజాస్వామిక వ్యవస్థకు మూల స్తంభాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జిల్లాల అభివృద్ధి కోసం జిల్లా పంచాయతీ సభ్యులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. డామన్ అండ్ డయ్యూలో జరుగుతున్న క్షేత్రీయ పంచాయతీరాజ్ పరిషత్‌ను ఉద్దేశించి ఆయన శుక్రవారం వర్చువల్ విధానంలో మాట్లాడారు. సామాన్యుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పంచాయతీ సభ్యులు కృషి చేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు శ్రమించాలని కోరారు. మీ జిల్లాలో పదో తరగతి, పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వండి. క్రీడల్లో ప్రశంసలు పొందడానికి మార్గదర్శనం చేయండి, మరింత ఎక్కువ మందికి టీకాకరణ జరిగేలా కృషి చేయండని చెప్పారు. సమష్టితత్వం చాలా విలువైనదని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నమ్ముతాయని చెప్పారు. ఆ దిశగానే అవి పని చేస్తున్నాయని చెప్పారు. వ్యవస్థ, విలువలు, అంకిత భావం పట్ల తమకు నమ్మకం ఉందని, సమష్టి బాధ్యత స్ఫూర్తితో తాము ముందడుగు వేస్తున్నామని చెప్పారు. తమకుగల అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం శక్తి, సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచుకునే పక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొన్నారు.

## బాక్సైట్ తవ్వకాలతో దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

కాదు అని వ్యాపారి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనవాణిలో 340 నుంచి 370 పిటీషన్లు రాగా, అందులో మొత్తం తమ భూములు దోచుకున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. రూ.500 ఎప్పుడు తిరిగిస్తావని అడిగితేనే హత్య చేశారని జనవాణిలో ఫిర్యాదు వచ్చింది. 30 వేల అమ్మాయిలు, మహిళలు మిస్సింగ్ అని చెబితే వైసీపీ నేతలు నాపై దుష్ప్రచారం చేశారు. కానీ హోం శాఖ, పార్లమెంట్లో ఏపీలో అమ్మాయిల మిస్సింగ్ పై ప్రకటన చేయగానే వైసీపీ నేతలు సైలెంట్ అయిపోయారు. పోలీసులు సైతం మీతో ఎఫ్ఐఆర్ కాపీలు ఉన్నాయా, ఆధారాలు చూపించండి అని తనను అడిగినట్లు చెప్పారు. కానీ అమ్మాయిల తల్లిదండ్రులు కొన్ని కారణాలతో ఫిర్యాదులు చేయలేరని, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగలేరని అభిప్రాయపడ్డారు. చోరీకి వచ్చి అత్యాచా రం చేశారని పోలీసులు సైతం నేతల తరహాలో మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో జనసేన నేత నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.

## ‘హెల్త్ ఎమర్జెన్సీ’ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: నిర్దేశిత 2030 లక్ష్యానికి ముందే క్షయ వ్యాధి నిర్మూలన దిశగా భారత్ ముందుకు సాగుతున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గుజరాత్లో ఏర్పాటు చేసిన జీ 20 ఆరోగ్యశాఖ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్గా ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత లభ్యతను అందరికి సులభతరం చేసేలా చొరవ చూపాలని జీ 20 సభ్యదేశాలకు పిలుపునిచ్చారు. ప్రజాప్రయోజన ఆవిష్కరణలకు ముందుకు రావాలని కోరారు. దీంతోపాటు తదుపరి ‘హెల్త్ ఎమర్జెన్సీ’ని నివారించేందుకు, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ స్థాయి చొరవ.. మనందరి ప్రయత్నాలకు ఒక ఉమ్మడి వేదికగా నిలుస్తుంది. డిజిటల్ విధానాలు, ఆవిష్కరణలు ఇందుకు తోడ్పడతాయి. ప్రజాప్రయోజనాల కోసం ఆవిష్కరణలకు ముందుకు రావాలి. ఒకే పనికి వేర్వేరుగా నిధుల వినియోగాన్ని నివారించేందుకు సహకరించాలి అని ప్రధాని మోదీ కోరారు. సాంకేతికత లభ్యతను సులభతరం చేయడం ద్వారా ‘గ్లోబల్ సౌత్’ దేశాల్లోని ఆరోగ్య సేవల్లో అంతరాన్ని పూడ్చేందుకు వీలు కలుగుతుందన్నారు. ‘నిక్షయ్ మిత్ర’ కార్యక్రమం కింద భారత్లో దాదాపు 10 లక్షల మంది క్షయ రోగులను పౌరులు దత్తత తీసుకున్నారని.. 2030 ప్రపంచ లక్ష్యానికి చాలా ముందుగానే దేశంలో టీబీ నిర్మూలిస్తామని చెప్పారు.

## జల విలయాన్ని ‘రాష్ట్ర విపత్తు’గా ప్రకటిస్తున్నా..

(మొదటిపేజీ తరువాయి)

సీఎం సుఖ్వీందర్ సుఖు తెలిపారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ను ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్రం స్పందించి దీనిని ‘జాతీయ విపత్తు’గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. ఆదివారం నుంచి కురుస్తున్న జోరువానల కారణంగా శిమ్లా సహా పలు జిల్లాల్లో కొండ చరియలు విరిగిపడి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సీఎం సుఖ్వీందర్ సుఖు మీడియాతో మాట్లాడుతూ సహాయక చర్యలను వేగవంతం చేశామని చెప్పారు. వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి కావాల్సిన సాయం అందజేస్తున్నామన్నారు. కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించి నష్టాన్ని అంచనా వేశాయని పేర్కొన్నారు. తక్షణమే ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ఈ వరదల కారణంగా రాష్ట్రానికి రూ.10వేల కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నామని సుఖు తెలిపారు. మరోవైపు సమ్మర్హిల్లో నేలకూలిన శివాలయం శిథిలాల కింద నుంచి ఇవాళ మరో మృతదేహాన్ని సహాయక బృందాలు వెలికితీశాయి. దాంతో వర్షాల కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 75కు చేరింది. ఒక్క శిమ్లాలోనే మూడు చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో 22 మంది ప్రాణాలు కోల్పోయారని ఎస్పీ సంజీవ్కుమార్ గాంధీ పేర్కొన్నారు. ఆలయ శిథిలాల మరో ఆరు మృతదేహాలుండొచ్చని భావిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 217 మంది ప్రాణాలు కోల్పోయారు. 11,301 ఇళ్లు పాక్షికంగా, పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండటంతో 506 రహదారుల్లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. కాంగ్రా జిల్లాలో వరదలు సంభవించిన నేపథ్యంలో గత మూడు రోజుల్లోనే 2,074 మందిని లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## వైసీపీకి భారీ షాక్

గన్నవరం, ఆగస్టు 18 (మనం న్యూస్): వైసీపీను వీడుతున్నట్లు గన్నవరం నేత యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించారు. టీడీపీలో చేరేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు అపాయింట్మెంట్ కోరుతున్నానని చెప్పారు. గన్నవరం అభ్యర్థిగా తాను పనికొస్తానని భావిస్తే టికెట్ ఇవ్వాలని కోరారు. విజయవాడలో తన అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు. ‘రానున్న ఎన్నికల్లో గన్నవరం టీడీపీ టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచి కానుకగా ఇస్తా. జగన్ను అసెంబ్లీలోనే కలుస్తా’ అని ఆయన వ్యాఖ్యానించారు. ‘2005లోనే అమెరికా గ్రీన్ కార్డు వచ్చినా రాజకీయాలపై ఇష్టంతో గన్నవరం తిరిగి వచ్చా. పాదయాత్రలో ఇంటింటికీ తిరిగాను. గన్నవరంలో ఎవరు ఎలా గెలిచారో అందరికీ తెలుసు. నేను గన్నవరం నుంచి ఓడినా కార్యకర్తలు నాతోనే ఉన్నారు. నాతో పని చేసినవారికి పదవులు ఇవ్వలేదు. రెండు రోజుల క్రితం పార్టీ పెద్దలను కలిసి టికెట్ అడిగా. అది వారికి సరిగ్గా అర్థం కాలేదు. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో తిరిగితే.. ఉండాలనుకుంటే ఉండు లేకపోతే వెళ్లిపో అన్నట్టుగా సజ్జల మాట్లాడారు. టీడీపీకు కంచుకోట లాంటి గన్నవరంలో వైసీపీ కోసం కష్టపడి పని చేశా. వైసీపీ కోసం పని చేసినందుకు ఇలాంటి దుస్థితి వస్తుందని ఊహించలేదు. బలాబలాలను బట్టి టికెట్ వస్తుందని వైసీపీలో కొందరు మాట్లాడటం చూస్తే విచిత్రంగా అనిపిస్తోంది. 2018లో సరిపోయిన నా బలం ఇప్పుడు సరిపోదా? తడిగుడ్డతో గొంతు కోయడం నా విషయంలో రుజువైంది. ఇప్పటివరకు టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్, దేవినేనిని నేను కలవలేదు. వారితో భేటీ అయ్యానని ఇంటెలిజెన్స్ నివేదికలు చెప్పాయా? నాకు అపాయింట్మెంట్ లేదా టికెట్ ఇవ్వని సీఎం జగన్‌కు ధన్యవాదాలు చెబుతున్నా’’ అని యార్లగడ్డ వ్యాఖ్యానించారు

# భగవంతుడు నిండైన భక్తికే దాసుడు



- కాలినడకన శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలం
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి(టీటీడీ), ఆగస్ట్ 18, మనం న్యూస్: నిండైన మనసుతో పూజించే పేద భక్తులకు భగవంతుడు దాసుడని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తమిళనాడు క్రిష్ణగిరి జిల్లా గోప సంద్రం లోని



దక్షిణ తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తున్నవందలాదిమంది భక్త బృందానికి శుక్రవారం శ్రీనివాసమంగాపురంలో చైర్మన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, భగవంతుని సేవకు పాదయాత్ర పెద్ద సాధనమని అన్నారు. స్వామివారిని పేదలు దర్శించే క్షణ కాలమే భగవంతుడు వారిని చూస్తాడన్నారు. విఐపిలు గంటల సమయం దేవుడి ఎదురుగా ఉన్నా ఆయన చూపు పేదల మీదే ఉంటుందని చెప్పారు. వందలాది సంవత్సరాలుగా ఎందరో మహానీయులు కాలినడకన తిరుమల శ్రీవారిని దర్శించుకుని తరిస్తున్నారని చెప్పారు. పూర్వం



శ్రీపురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తి ప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్నిదశ దిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలన్నారు. జేఈవో వీర బ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి,ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్ రాయులు, దక్షిణ తిరుపతి ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ స్వామి, వందలాది మంది పాద యాత్ర భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శబరిమలైలో మంత్రి పెద్దిరెడ్డి



సోమల, ఆగష్టు 18, మనం న్యూస్ : కేరళ రాష్ట్రం శబరిమలై కొండలలో వెలిసిన అయ్యప్ప స్వామిని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రి బృందం శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానంతరం శ్రీ మంజు లోకమాత అమ్మవారిని, దర్శించుకున్నారు. మంత్రి వెంట రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి చిత్తూరు ఎంపీ ఎన్. రెడ్డప్ప వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి యువనేత వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

## గడప గడపకు సంక్షేమ తోరణం

- జగనన్న ప్రభుత్వంను ఆదరిద్దాం
- సంక్షేమం, అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి
- గడప గడపకు మన ప్రభుత్వంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్: జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఇంటి గుమ్మం ముందు సంక్షేమ తోరణమై కనిపిస్తోంది అంటూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం ఎన్ఆర్ కమ్మపల్లి పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆయనకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతించి హారతులతో ఆహ్వానం పలికారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను ప్రతి ఇంటికి అందిస్తూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి జగనన్నకు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గత ఎన్నికల్లో ఆదరించి 40వేలకు పైగా మెజారిటీ ఇచ్చారని, ప్రజలు తన పట్ల చూపిన ఆదరణకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత నాలుగేళ్లుగా అడగకుండానే అన్నీ ఇస్తూ, ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు పూర్తి చేసి కష్టపడుతున్నారన్నారు. ఆయన బిడ్డకు వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా బరిలో నిలచే అవకాశం వచ్చినందున ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేయాల్సిన పనుల గురించి తెలుసుకుని అక్కడి ప్రభుత్వ అధికారులతో చర్చించి ఆ పనులను పూర్తి చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అక్కడ జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది.

## ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

- రేపు ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ మధ్యాహ్నం 2 నుండి కౌంటింగ్ , ఆపై ఫలితాలు వెల్లడి





పిచ్చటూరు, ఆగస్టు 18, మనం న్యూస్: పిచ్చాటూరు మండలంలోని ఆడవికోడియంబేడు సర్పంచ్, గోవర్ధనగిరి 7వ వార్డు ఎన్నికకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఎన్నికల సామగ్రీతో పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయం నుండి బయలుదేరి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శనివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ఆపై ఫలితాలు వెల్లడించనున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికలు జరిగే అడవికోడియంబేడు సర్పంచ్ స్థానానికి మొత్తం 1033 ఓట్లు ఉన్నాయని, గోవర్ధనగిరి 7వ వార్డుకు 114 ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ కు అడవి కొడియంబేడు ఎంపీపీ పాఠశాలలో 2 పోలింగ్ బూత్లు, వార్డు సభ్యుని ఎన్నికలు నారాయణ రాజు కండ్రిగ అంగన్వాడీ కేంద్రంలో ఒక బూత్ ఏర్పాటు చేశామన్నారు. ఈ 3 బూత్లకు 3 పీఓలు, 3 ఏపీఓలు, 5 మంది ఓపీఓలను నియమించమని ఎంపిడిఓ వెల్లడించారు.

## నగరంలోని శ్మశానవాటికల ఆధునీకరణకు చర్యలు చేపడుతున్నాం

- కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్: నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని శ్మశానవాటికలను ఆధునీకరించేందుకు చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అన్నారు. స్థానిక కరకంబాడి మార్గంలోని గోవిందధామం(దహన సంస్కార వాటిక) ను శుక్రవారం ఉదయం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. మృత దేహాన్ని తీసుకు రావడం, ఖననం చేయడం, ఖర్మ కాండలు నిర్వహించే విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఆరు శ్మశాన వాటికలు ఉన్నాయన్నారు. మనిషి చివరి యాత్ర గౌరవ ప్రదంగా జరిగేలా ఉండేందుకు వీలుగా అన్ని శ్మశాన వాటికలు అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగానే గ్యాస్‌తో దహనక్రియలు నిర్వహిస్తున్న గోవింద ధామంను పరిశీలించామని అన్నారు. ఈ గోవింద ధామం ను మహా ప్రస్థాన సేవా సమితి, నగరపాలక సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా అన్ని శ్మశాన వాటికలు అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి శ్మశాన వాటికలో అన్ని మౌళిక



వసతులు ఉండేలా మరుగుదొడ్లు, స్నానపు గదులు, ఖర్మకాండ చేసే గదులు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్లు ఆదం రాధారెడ్డి, బోకం అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌలీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, సర్వేయర్ దేవానంద్, గోవింద ధామం ప్రతినిధులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు బయో స్టాట్ ఫెస్టిఫైడ్ ఆర్థిక సహాయం



పీలేరు, ఆగస్టు 18, మనం న్యూస్ : పీలేరు మండలం అగ్రహారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు పీలేరు బయో స్టాట్ పెస్టిసైడ్ కంపెనీ ఉమ్మడి చిత్తూరు జిల్లా నాగరాజ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న పదిమంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 రూపాయలు చొప్పున వారి తల్లిదండ్రులకు అందజేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెస్టిసైడ్ కంపెనీకి వచ్చిన లాభాలలో కొంత మేరకు పేద రైతుల పిల్లల విద్యాభివృద్ధికి సహాయం చేస్తున్నామని ఇలా వారికి సాయం చేయడం సంతోషదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ రెడ్డప్ప రెడ్డి మస్తాన్ సాహెబ్ శ్రీధర్ బాబు నుస్రత్ జుబేనా అమర్నాథ్ రెడ్డి వెంకట్ రమణ మునిరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.రకులు తన వ్యాయామ ఉపాధ్యాయులు జీ.సురేంద్ర రెడ్డి అని తెలిపారు. ఆయన శిక్షణలోనే తాను జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. గుర్రం సిద్ధార్థ పరుగు పందెంలో కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని పాల్గొంటానని తన ఇంటిపేరు గుర్రం అయితే పరుగులో 'రేసుగుర్రం లాగా దూసుకుపోవడం అలవాటైందని అన్నాడు. తన కుమారుడు పరుగుపందెంలో రాణించడంసిద్ధార్థ తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు.గుర్రం సిద్ధార్థ తండ్రి గుర్రం నారాయణ దొడ్డిపల్లి లో పుట్టి పెరిగి గత 25 సంవత్సరాల నుండి దళిత ఉద్యమ నేతగా, సామాజిక కార్యకర్తగాపనిచేస్తున్నారు.తల్లి వనజాక్షి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు. తనకు చిన్నతనము నుండి విద్య అంటే ఎంతో మక్కువ అని ఆ రోజులలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావని మారుమూల గ్రామంలో పాఠశాలకు వెళ్లాలంటే గుట్లు ముళ్ళు పొదలు రాళ్లు రప్పల్లో నడవాల్సి వచ్చేదని తాను అప్పట్లో సాధించాలనుకుంటున్న లక్ష్యాన్ని తన కుమారుడు రూపంలో చూసుకొని సంతోష మేస్తుందని తన తండ్రి నారాయణ తెలిపాడు.

## పరుగు పందెంలో రాణించిన పీలేరు దొడ్డిపల్లిగుర్రం సిద్ధార్థ

పీలేరు, ఆగస్టు 18, మనం న్యూస్ : తల్లిదండ్రులు చిన్నతనంలో పడ్డ కష్టాలు బాధలను గుర్తించుకొని తన విద్య ద్వారా వారి కష్టాలు కన్నీళ్లు బాధలను దూరం చేయాలని ఏకైక లక్ష్యంతో ఒక గమ్యం ఏర్పరచుకున్న పరుగు పందాలలో ప్రథమ స్థానంలో నిలిచి పీలేరు సత్తా చాటిన విద్యార్థి తమ కుమారులు వారి ఇంటి పేరును నిలబెట్టాలని కోరుకుంటారు 'గుర్రం' తన ఇంటిపేరు అయిన సిద్ధార్థ పీలేరు మండలం, దొడ్డిపల్లి బండమీదపల్లికి చెందిన గుర్రం నారాయణ వనజాక్షి దంపతుల ప్రథమ పుత్రుడు గుర్రం సిద్ధార్థ ప్రస్తుతం మదనపల్లి జవహర్ నవోదయా విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతున్నాడు. నవోదయ విద్యాలయ సమితి దక్షిణ భారత స్థాయిలో ఇటీవల జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో పాల్గొని 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించాడు. ఆగస్టు నెల 24, 25, 26 తేదీలలో గుజరాత్ రాష్ట్రం నడియాడ్ లో జాతీ యస్థాయిలో జరుగు పోటీలకు సిద్ధమవుతున్నాడు.గుర్రం సిద్ధార్థ తాను ఈ స్థాయిలో రాణించారు.



## సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో

బంగారు పాల్యం, ఆగస్టు 18, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని 1.2. సచివాలయం కేంద్రాలను శుక్రవారం సచివాలయము కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి చూడాలని ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. వాలంటరీలు గ్రామాలకు వెళ్లి గ్రామ సంస్థలు తెలుసుకొని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే అన్నారు. అలాగే గృహ నిర్మాణం పై 100 శాతం దృష్టి పెట్టి పెంచే చూడాలని అన్నారు. వాలంటీర్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం సచివాలయం పరిధిలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకరయ్య.అవంతి. సచివాలయం సిబ్బంది వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం అమ్మవారికి

## బంగారు కనుబొమ్మలు, ముక్కుపుడక, తిలకం బహుకరణ



బంగారు పాల్యం, ఆగస్టు 18, మనం న్యూస్ : వజ్ఞాపురం బోయ కొండ గంగమ్మ ఆలయానికి ఐరాల మండలం వడ్రాంపల్లి గ్రామ పంచాయతీ మిట్ట ఇండ్లు గ్రామంలో యుండి బెంగళూరు నందు బిల్డర్ వ్యాపారం చేస్తున్న రాళ్లపల్లి కల్పన హరీష్ నాయుడూ అండ్ కుమారుడు రాళ్లపల్లి మదన్మోహన్‌లు వజ్రాలపురం బోయకొండ గంగమ్మకు మొక్కుబడిగా అభిషేక పూజలు నిర్వహించి అమ్మవారికి రూపాయలు 120000(ఒక లక్ష ఇరవైవేలారూపాయలు) విలువ చేయు బంగారు ముక్కుపుడక తిలకం, కనుబొమ్మలు అమ్మవారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మలు రాధమ్మ , క్రిష్ణప్ప ఆలయమర్యాద ప్రకారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు శివ లింగయ్య ,నాగరాజ, రాంమూర్తి నాయుడు, సుబ్బానా యుడు, శంకరయ్య ఆలయ మేనేజరు యస్.మొగిలప్ప, అర్చకులు మొగిలప్ప స్వామి పలువురు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు పూజలు



కాణిపాకం, ఆగస్టు 18, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం నందు ధ్వజస్తంభమునకు రాగి రేకులు తొడుగులను ఏర్పాటు చేయుటకు, ఈరోజు ఆలయం నందు ధ్వజస్తంభమునకు బాలఆలయం చేయడం జరిగింది, ఈ బాలాఆలయ కార్యక్రమం నందు చిన్న ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, కలశ పూజ, హోమాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు ఈ.ఓ వెంకటేశు , ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ రంగ స్వామి, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో సమాచార హక్కు చట్టం కమిషనర్



కాణిపాకం, ఆగస్టు 18, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (ఆర్‌టిఐ) సమాచార హక్కు చట్టం కమిషనర్. కట్ట జనార్ధన్ రావు గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద జేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు , ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ రంగస్వామి, చిత్తూరు జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఐరాల తాసిల్దార్, ఎండీవో, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు వస్తున్న భక్త బృందానికి స్వాగతం పలికిన టిటిడి చైర్మన్



చంద్రగిరి, ఆగస్టు 18, మనం న్యూస్ : తమిళనా డు క్రిష్ణగిరి జిల్లా గోపసముద్రంలోని దక్షిణ తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమల పాదయాత్రగా వస్తున్న వందలాదిమంది భక్త బృందానికి శ్రీనివాస మంగా పురంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవకు పాదయాత్ర పెద్ద సాధనమని అన్నారు. స్వామివారిని పేదలు దర్శించే క్షణకాలమే భగవంతుడు వారిని చూస్తుం టారాని , విఐపిలు గంటల సమయం దేవుడు ఎదురుగా ఉన్న చూపు పేదల మీదే ఉంటుందని అన్నారు. అదేవిధంగా వందలాది సంవత్సరాలుగా ఎందరో మహానీయులు కాలి నడకన తిరుమల శ్రీవారిని దర్శించుకుని తరిస్తున్నారని చెప్పారు. పూర్వం శ్రీపురందర దాసులు, శ్రీ వ్యాసరాజయతీ శ్వరులు, శ్రీమాన్ అన్నమాచా ర్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తి ప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి, స్వామివారి వైభవా న్నిదశ దిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవ దేవుని కృపకు అందరూ పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో జేఈవో వీరబ్ర హ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరిండెంట్ చెంగల్రా యలు, దక్షిణ తిరుపతి ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ స్వామి, వందలాది మంది పాద యాత్ర భక్తులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# ఎస్‌ఎస్‌ఆర్- 2024 ప్రకారం తప్పనిసరి

- ప్రతి ఇల్లు ఓటర్ సర్వే జరగాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి
- జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ -2024 సర్వే 84% పూర్తి
- జిల్లా కలెక్టర్



తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్: జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 మేరకు ఇంటింటి సర్వే నేటికి 84 శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో , ఏ అర్ ఓ లతో, ఏ ఈ ఆర్ ఓ లతో వర్చువల్ విధానంలో అమరావతి నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 పై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అధికారి, నియోజక వర్గ ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు పాల్గొన్నారు.ఎస్. ఎస్. ఆర్- 2024 ప్రకారం తప్పనిసరి ప్రతి ఇల్లు ఓటర సర్వే జరగాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఎస్. ఎస్. ఆర్- 2024 లో భాగంగా ఇప్పటి వరకు ఫారం 6,7,8 లు 1,27,461 వచ్చాయని క్షేత్రస్థాయిలో ఎప్పటి కప్పుడు పరిశీలించడం జరుగుతున్నదని అన్నారు. ఈ నెల 21లోపు వందశాతం ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 సర్వే పూర్తిచేయ నున్నా మని వివరించారు. యువ ఓటర్ల నమోదు కు 13,477 దరఖాస్తులు అందాయని తెలిపారు. నిర్దేశించిన మేరకు ఈ నెల 21 నాటికి డోర్ టు డోర్ వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో డోర్ నెంబర్లను సరిచేయనున్నమని వివరించారు. స్పెషల్ ఆఫీసర్ లు ఒకే వ్యక్తి 5 పైన ఇచ్చిన ఫారాల ను పరిశీలించి 13, 14 నోటీస్ లు ఇచ్చి చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక కమిషనర్ హరిత , డి ఆర్ ఓ కోదండ రామి రెడ్డి , ఇ ఆర్‌ఓ లు కిరణ్ కుమార్ , రామారావు , చంద్రముని , కనక నరసారెడ్డి, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు చెన్నయ్య, భాస్కర్ రెడ్డి, రాధమ్మ, జ్యోతి, ప్రసాద రావుఏ ఈ ఆర్ ఓ లు , ఎన్నికల తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

## తిరుమలలో విశ్రాంతి గృహం నిర్మాణానికి భూమిపూజ



తిరుమల,ఆగస్ట్ 18, మనం న్యూస్: ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ సెల్కాన్ ఆధ్వర్యంలో తిరుమలలో విశ్రాంతి గృహం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమం లో ఈవో ఎవి.ధ ర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ విశ్రాంతి గృహ నిర్మాణాన్ని ఏడాది లోపు పూర్తి చేస్తామని సెల్కాన్ సంస్థ చైర్మన్ వై.గురు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 18, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఓ యువ కుడు తీవ్రంగా గాయ పడిన సంఘటన శుక్ర వారం కురబలకోట మండలంలో చోటుచే సుకుంది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరా లు ఇలా ఉన్నాయి. మండ లంలోని ముది వేడుకు చెందిన రవీంద్ర కుమా రుడు కే.రాజేష్ (20) సొంత పని మీద బైకులో కడప క్రాస్ రోడ్డుకు వెళ్ళాడు. పని ముగించుకుని అక్కడి నుంచి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యం లోని గుట్ట మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోకు సైడ్ ఇవ్వ బోయి అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో, ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణా పాయం తప్పి కోలుకుంటున్నాడు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పీలేరు తహసిల్దార్‌కి ప్రశంసల వెల్లువ



పీలేరు, ఆగస్టు 18 , మనం న్యూస్ : ఉత్త మ సేవలు గాను భార త స్వతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్న పీలేరు తహసీల్దార్ ధనుంజయులకు ప్రశంసల వెల్లువ కొనసాగుతుంది శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరి మడుగు సుభాష్ తుమ్మల ధరణి కుమార్ మల్లికార్జున్ వైద్య ఉద్యోగి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ ధనంజయలకు శాలువా కప్పి బొకేలు అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపి మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామపంచాయతీ దళితులకు సంబంధించిన భూములను ఆగ్రకులస్తులైన వారు భూ కబ్జాలకు ఆక్రమణలకు పాల్పడుతు న్నారని వారిపై తగల చర్యలు తీసుకొని దళితుల భూములను దళితులకే చెందేటట్టు చేయాలని ఈ సందర్భంగా వారు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ సంస్థ లో ప్రజా సేవలకు తనదైన ముద్రతో కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చిన వారికి వారి సమస్యలు తెలుసుకొని సరైన టైంలో వారికి పరిష్కారం చూపే విధానం మండలంలో భూ సమస్యల పైన రైతు సమస్యలు పరిష్కారం చూపుతూ ఆయన చేసిన సేవలకు ఉత్తమ తహసిల్దారుగా ప్రశంసలు అందుకోవడం అభినందనీ యమని తెలియజేశారు. అలాగే పీలేరులోనే కార్పెంటర్లు సంఘం వారు ధనంజయలను దుశ్శాలువాతో సన్మానించి బొకేలు అందజేసి స్వీట్లు పంచారు మీ సేవకు మా సలాం అన్నారు.

## మారెమ్మ ఆలయానికి రూ.1లక్షా 50 వేలు విరాళం

- ఆలయాల నిర్మించే సంస్కృతిని కాపాడుకుందాం
- ప్రముఖ పారిశ్రామికవేత్త జయ చంద్రారెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి



బి.కొత్తకోట,ఆగస్టు 18, మనం న్యూస్ : ములకలచెరువు మండలం పర్తికోట గ్రామపంచాయతీలో వెలసిన గ్రామ దేవత అయిన దుర్గామాత స్వరూపిణి మారెమ్మ గుడి ప్రహరీ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త , మొరుసు కాపు రెడ్డి సంఘం నేత కదిరి నాధుని కోట దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి ఒక లక్ష రూపాయలు, మంత్రి గిరిధర్ రెడ్డి 50వేల రూపాయలు విరాళము అందించారు. ఈ సందర్భంగా మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. ఈ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు మాధవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,నరసింహారెడ్డి ,రాజశేఖర్ లు కలిసి పారిశ్రామిక వేత్త జయ చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ గ్రామంలో ఉన్న ఆలయానికి ఆహ్వానించారు. ఆయన శుక్రవారం ములకలచెరువు మండలంలోని పర్తీ కోట గ్రామానికి వెళ్ళగా గ్రామస్తులు మేళ తాళాలతో, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక ఆలోచనలు కలిగే అనేక ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధికి విరాళాలను అందిస్తున్నామన్నారు. సనాతన ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ విశ్వాసానికి, నమ్మకానికి నెలవయినా పురాతన ప్రాశస్తం కలిగిన దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతూ వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ,పల్లె సీమల్లో భక్తి భావం ఇనుమడింపజేసే విధంగా తన వంతు ప్రోత్సాహం ,సహ కారం ఉంటుందని భావితరాల వారికి కూడా మన ఆచార వ్యవహారా లను సన్మార్గంలో అందజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అప్పుడే మనకు ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆలయాన్ని మీరందరూ సమిష్టిగా నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ కోరిక మేరకు తన వంతుగా లక్ష రూపాయలు,తన బావ అయినా మంత్రి గిరిధర్ రెడ్డి ద్వారా 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే వేపూరు కోటకు చెందిన మార్కిరి ఆంజనేయ రెడ్డి రూ. 1116,మాజీ ఉప సర్పంచ్ ముత్ర శ్రీరాములు రెడ్డి రూ.1116రూపాయలు అందించడం సంతోషం అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మారెమ్మ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తున్న ప్రముఖులు జయ చంద్రారెడ్డి ,గిరిధర్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనేక సందర్భాల్లో నియోజక వర్గంలో ఉన్న ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి ,మృతి చెందిన పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సర్పంచ్ కేశవరెడ్డి, ఎంపీటీసీ నరసింహనాయుడు ,ఎక్స్ వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి , మాజీ సర్పంచులు రెడ్డప్ప రెడ్డి , మస్తాన్ రెడ్డి , మార్కిరి వారి పల్లి రెడ్డప్పరెడ్డి ,మార్కిరి ఆంజనేయ రెడ్డి ,మంత్రి గిరిధర్ రెడ్డి , దాధం లోకనాథరెడ్డి ,బాయి గడ్డ శివరాం రెడ్డి, శెట్టి పల్లి సురేంద్ర,మాధవ రెడ్డి,బి.శంకర్ రెడ్డి ,మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి ,మలిగి శ్రీనివాసులు రెడ్డి ,సురేందర్ రెడ్డి, మగ్గాల భాస్కర్ , గాలేటివారిపల్లి శ్రీనివాసులు, స్టూడియో కాలేశా, ఆవుల మాధవరెడ్డి, కందుకూరు వెంకటేశ్వర రెడ్డి ,ఎస్ఎన్ రాజశేఖర్రెడ్డి, ముత్ర శ్రీరాములు రెడ్డి, మెకానిక్ చిన్న రెడ్డి ,ఎం మల్లికార్జున రెడ్డి ,శేఖర్ బాబు, రాయిని రాజశేఖర్ ,రేఖ రాణి, మాజీ ఉపసర్పంచ్ శివలింగారెడ్డి, కుమ్మరపల్లిలోల్ల సుధాకర్ రెడ్డి ,ఆవుల సాంబశివరెడ్డి, స్టోర్ శంకర్ రెడ్డి, దుసాని వారి పల్లి రమణారెడ్డి, పల్లి గడ్డ మద్ది రెడ్డి ,రెడ్డప్ప రెడ్డి, కే కేశవరెడ్డి, మల్లప్ప నాయుడు, బేరి చిన్నరెడ్డన్న, బి మల్లికార్జున రెడ్డి, రవీందర్ రెడ్డి, కే చిన్నపరెడ్డి, కే అమర్నాథ్ రెడ్డి, బాబు రాయిని రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

- కల్తీ లేని నాణ్యతతో కూడిన రుచికరమైన వంటకాలు అందించడమే తార లక్ష్యం
- రేగాలియా హోటల్ లో రెండు రోజులు ప్రత్యేక శిక్షణ
- శిక్షణకు హాజరైన వందమంది అధినేతలు ప్రతినిధులు



తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్ : ఆరోగ్యమే మహాభాగ్యమని కల్తీ లేని నాణ్యత కూడిన రుచికరమైన వంటకాలను తిరుపతి జిల్లా ప్రజలకు కస్టమర్లకు అందించడమే తారా లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ చిల్లీస్ హోటల్ అండ్ రెస్టారెంట్ అధినేత చిలిస్ అంజి తార సెక్రెటరీ వెంకయ్య తారా జాయింట్ సెక్రెటరీ నితిన్ చక్రవర్తి అన్నారు.. స్థానిక రెగాలియా హోటల్లో రెండు రోజులు పాటు తిరుపతి హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి షరా అండ్ డైమండ్ ట్రైనర్ కి సలహాదారుడు సభ్యులు డాక్టర్ పసుపర్తి హాజరై తిరుపతి జిల్లా పరిధిలోని ప్రధానమైన 100 హోటల్స్ అండ్ రెస్టారెంట్ అధినేతలు ప్రతినిధులకు ఆహార భద్రత నిర్వహణ పరిశుద్ధత పద్ధతులపై కల్తీ లేని నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను వంటకాలను ప్రజలకు కస్టమర్లకు ఏ విధంగా అందించాలో దానిపై రెండు రోజుల పాటు శిక్షణ అందజేశారు. అంతకుముందు ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ జీవి వెంకటేశ్వరరావు ఫుడ్ ఇన్స్పెక్టర్లు మద్దిలేటి జగదీష్ నర్మదా షిర రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి తార సెక్రటరీ వెంకయ్య జాయింట్ సెక్రెటరీ నితిన్ చక్రవర్తి ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ చిల్లీస్ అంజి వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. నూటికి 99 శాతం కల్తీ లేని నాణ్యమైన ఆహారాన్ని రుచిక రమైన వంటకాలను ప్రజలకు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని తద్వారా ప్రజలకు మంచి రుచికరమైన కల్తీ లేని ఆహారాన్ని అందించేందుకు సైనికుల పనిచేస్తామని హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలు ప్రతినిధులు స్పష్టం చేశారు. అలాగే మరెన్నో శిక్షణ తరగతులను హోటల్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలకు ప్రతినిధులకు నిర్వహించి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరుగు తుందని చిల్లీస్ అంజి నితిన్ చక్రవర్తి లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చిల్లీస్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి రేగాలియా హోటల్స్ అధినేత నితిన్ చక్రవర్తి లతోపాటు సింధూర పార్క్, పి.ఎస్ 4 , రోబో, మధుర రాహుల్, సాల్ట్ పెప్పర్ రెస్టారెంట్ ల మను బైక్స్ చార్మినార్ గోల్డెన్ బాలాజీ వెంకటాద్రి లోకేష్ కెల్విన్ స్కిల్ సహజ ఐస్ క్రీమ్ హోటల్స్ అండ్ రెస్టారెంట్ ల వందమంది అధినేతలు పాల్గొన్నారు.

## రేపే ఎపి స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, 2 కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్

- అభ్యర్థులు హాల్ టికెట్ తోపాటు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి
- ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదు
- కోదండరామిరెడ్డి

తిరుపతి, ఆగష్టు 18, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ చే సివిల్ సర్వీసెస్ ,గ్రూప్ 1, గ్రూపు 2 కోచింగ్ కోసం దరఖాస్తు చేసున్నవారికి ఈ నెల 20న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు , పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా రెవెన్యూ అధికారి కోదండరామి రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఎ.పి.స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్ , గ్రూప్ 1, 2 కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై సంబందిత శాఖలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.సి.వెల్ఫేర్ అధికారి చెన్నయ్య తో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా నాలుగు చోట్ల నిర్వహణ వుందని తిరుపతి జిల్లా కేంద్రంగా 5 పరీక్షా కేంద్రాల్లో 2325 మంది ఈ అర్హత పరీక్ష వ్రాయ నున్నారని, పరీక్షా సమయం ఆదివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని అన్నారు. రాష్ట్ర పర్యవేక్షణ అధి కారిని అన్నపూర్ణమ్మ, జిల్లా పర్యవేక్షణ అధికారి ఎస్.సి. వెల్ఫేర్ అధికారి చెన్నయ్య ని నియమించడం జరిగిం దని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో గంట ముందు నుం డే అనుమతి వుటుం దని



అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో హాల్ టికెట్ తో పాటు తప్పనిసరి ఫోటో ఐడి వుండాలని అన్నారు. ఈ అర్హత పరీక్ష వ్రాయడానికి పలు జిల్లాల నుండి రానున్నారని , ఎపిఎస్ఆర్టిసి రవాణా సౌకర్యం కల్పించాలని, పరీక్షలనిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ క్యాంపుల ఏర్పాటు చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు : ఎస్.వి.ఆరట్స్ కళాశాల వింగ్ ఎ లో 600 మంది , వింగ్ బి లో 600 మంది, శ్రీ పద్మావతిమహిళా డిగ్రీ మరియు పి జి కళాశాల లో 600 మంది, శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాటశాల 300 మంది, ఎస్.వి.యునివర్సిటీ కాంపస్ హైస్కూల్ నందు 225 మంది అభ్యర్థులు ఈ అర్హత పరీక్ష వ్రాయనున్నారని వివరించారు. ఈ సమీక్షలో పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు , విద్యుత్ శాఖ డి ఇ శ్రీనివాసులు, ఆర్ టి సి ఎటిఎం డి ఆర్ నాయుడు , మెడికల్ ఆఫీసర్ ఉదయశ్రీ ,డి టి రామచంద్ర , పోలీస్ డిపార్ట్ మెంట్ బాలచంద్ర రాజు, ఎ ఎస్ ఓ లు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

- బాధితురాలి పరిస్థితి విషమం.



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 18, మనం న్యూస్ : కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన పుంగనూరు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు బాధితురాలు కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుంగునూరు మండలం రాంపల్లికి చెందిన చక్రపాణి భార్య పార్వతమ్మ (32) అత్తతో గొడవపడి మన స్థాపం చెంది ఇంట్లో ఉన్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వెంటనే ఆమెను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా అత్యవసర విభాగం వైద్యులు ప్రథమ చికిత్స అందించి బాధితురాలు పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం పార్వతమ్మ పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఘటనపై పొంగనూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహాభారత ఉత్సవానికి రూ.50,000లు విరాళం వితరణ

- రెడ్డి కుమారికి సన్మానం
- సర్పంచ్ రూప రామమూర్తి



చంద్రగిరి, ఆగస్టు 18, మనం న్యూస్ : చంద్రగిరిలో ద్రౌపతి సమేత ధర్మరాజులు మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయం ధర్మకర్త విరూపాక్షి శంకర్ రెడ్డి నిర్వహిస్తున్నారు. శుక్రవారం మహాభారత ఉత్సవానికి గ్రామ సర్పంచ్ రూప రామమూర్తి రూ 50,000/లు విరాళంగా వితరణ చేశారు. ఇందులో భాగంగాబం గారు పాళ్యం చెందిన ఆల్ ఇండియా రేడియో మరియు టీవీ ఆర్టిస్ట్ గానకో కిల బిరుదాంకితరాలు రెడ్డి కుమారిని సర్పంచ్ రూప రామమూర్తి దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు.మహాభారతం పగులు హరికథ, రాత్రి శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి బుర్ర చిన్నయ్య నాయుడు పీలే రు వారి బృందం. సాంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్టుగా అద్భుతంగా కళాకారులు ప్రదర్శన వేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ స్తులు మహాభారత ఉత్సవాలు తిలకించడానికి తండోపతండాలుగా తరలివచ్చి తిలకిస్తున్నారు.

## టీటీడీ పెన్షనర్ల కోసం మొబైల్ యాప్

- ఆవిష్కరించిన టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 18, మనం న్యూస్: పెన్షనర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ పెన్షనర్ మొబైల్ యాప్ పేరుతో రూపొందించిన మొబైల్ యాప్ను శుక్రవారం టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆవిష్కరించారు. తిరుపతిలోని పరిపాలనా భవనంలో గల ఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. టీటీడీలో 8,120 మంది పెన్షనర్లు ఉన్నారు. పేస్లిప్పులు, వ్యక్తిగత వివరాలు, జీవన్ప్రమాణ్ (లైవ్ సర్టిఫికేట్ వివరాలు), పెన్షన్ బెనిఫిట్లు, కుటుంబ సభ్యుల వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. త్వరలో యాప్స్టోర్లో డౌన్లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. టీటీడీ ఐటి విభాగం, అకౌంట్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సిజిజి సర్వీసెస్ వారు ఈ యాప్ను రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎఫ్ఏసిఏవో ఓ.బాలాజి, ఐటి జిఎం ఎల్ఎం.సందీప్,అదనపు ఎఫ్ఏసిఏవో రవిప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి పెళ్లి కానుకల పంపిణీ

- ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి

చంద్రగిరి, ఆగస్టు 18, మనం న్యూస్ : చంద్రగిరిలోని స్థానిక కొత్తపేట చర్చి వీధి మరియు ఇందిరమ్మ కాలనీ చెందిన నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్లి కానుకను ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి అందజేశారు. స్థానిక కొత్తపేట చర్చి వీధి చెందిన డికే. ఢిల్లీ రాణి రూప్ కుమార్ మరియు చంద్రగిరి పంచాయతీలోని ఇంది రమ్మ కాలనీ చెందిన ప్రశాంత్ పోసిన వధూవరులకు పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, తాళిబొట్టు, కాలి మెట్లు, భాషికాలు, స్వీట్ బాక్స్, శ్రీవారి ప్రసాదం నూతన వధూవరుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప రామమూర్తి, ఎంపిటిసిలు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, వార్డు మెంబర్ జ్యోతి ప్రసన్న,వైకాపా చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూలస్థాన ఎల్లమ్మ పాలకమండలి మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన ఎంపీడీఓ, వెల్ఫేర్‌కి ఘన సన్మానం



నల్లచెరువు, ఆగస్టు 18, మనం న్యూస్ : నల్లచెరువు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో శకుంతలకు శ్రీ సత్యసాయి జిల్లాలో ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు ఆగస్టు 15 తారీకు న కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే ఎం.అగ్రహారం సచివాలయంలో పనిచేస్తున్న ఉత్తమ వెల్ఫేర్‌గా శివశంకర్ అవార్డు పొందారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఏఓ రామకష్ణ, ఎంఈఓ తిరుపాల్ నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు పంచరత్నమ్మ, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది కలిసి శాలువలతో, పులహారలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల అందించడంలో ఎంపీడీవో శకుంతల ముఖ్య పాత్ర పోషించారు అన్నారు. ఆమె మంచితనం, ఆమె తోటి అధికారులతో మాట్లాడే విధానం, సామాన్యులకు ఏదైనా సమస్య ఉండి ఆమె దగ్గరికి వెళితే సమస్యకు గల కారణాలు తెలుసుకొని తక్షణం పరిష్కరించే స్వభావం ఆమెది అన్నారు. ఇలాంటి ఎంపీడీవోతో పని చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి అవార్డు పొందుటకు అన్ని విధాల ఎంపీడీవో శకుంతల అర్హులని పేర్కొన్నారు. అలాగే ఎంపీడీవోకి అభినందనలు తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఓటర్ సర్వే పగడ్బందీగా నిర్వహించండి
- ఆర్డీవో భాగ్యరేఖ



ఓబులదేవర చెరువు, ఆగస్టు 18, మనంన్యూస్ : మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ ఈ సందర్భంగా తెలిపారు, నేటి నుంచి ట్రాక్టర్లు, ఎద్దుల బండిలో, ఇసుక రవాణా చేయరాదని అలా చేస్తే చర్యలు తప్పవని హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుకరీచుల్లో మాత్రమే ఇసక తీసుకోవాలని అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అలాగే బిఎల్వోలు ఇంటింటా ఓటర్ సర్వేలో భాగంగా బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో భాగ్యరేఖ సూచించారు, ఓటర్ సర్వేలో బిఎల్వోలు, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీలకతీతంగా నిజాయితీగా ఓటర్ సర్వే నిర్వహించాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్ నాథ్ రెడ్డి రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్, రెడ్డి శేఖర్, ఆర్ఐ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రుడికి ఆర్థిక సహాయం



పెనుకొండ, ఆగస్టు 18, మనం న్యూస్: సరస్వతి పుత్రుడికి జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు రూపా యలు 1,44,000 చెక్కును అందజేశారు. శుక్రవారం పెనుకొండ మండలంలో జిల్లా కలెక్టర్‌హొపి.అరుణ్ బాబు పలు కార్యక్రమాలలో పా లొన్నారు. గుట్టూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ దినపత్రిక నందు ఆపన్న హస్తం అందించాలని వార్త ప్రచురించగా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి సుమారు 1,44,000వేల రూపాయల చెక్కులు డేనియల్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివి, కర్నూల్ విశ్వ భారతి వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించినహొడేనియల్ నాయక్ అభినందనలు తెలిపారు. జిల్లా యంత్రాంగంహొ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, స్థానిక సబ్ కలెక్టర్ కార్తీక్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులుహొసెరికల్చర్ జెడి పద్మావతి, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ ఏడి చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్ నాయక్, లతా బాయ్, తాసిల్దారు స్వర్ణలత, పంచాయతీ సెక్రటరీ శారదమ్మ, ఎంపీడీవో శివశంకరప్ప, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతికి రావడం సంతోషంగా వుంది

- హీరో కార్తికేయ

తిరుపతి, ఆగస్టు 18, మనం న్యూస్ : తిరుపతికి రావడం సంతోషంగా వుందని బెదురులంక 2012 సినిమా హీరో కార్తికేయ అన్నారు.శుక్రవారం ఒ ప్రైవేటు హోటల్ లో జరిగిన బెదురులంక 2012 సినిమా కార్యక్రమములో హీరో కార్తికేయ మాట్లాడుతూ బెదురులంక 2012 ఆగస్ట్ 25 న రిలీజ్ కానుందనీ రిలీజ్ వారం క్రితం తిరుపతికి రావడం సంతోషంగా వుందని అన్నారు.ఈ సినిమా యుగాంతం దేవుడు మీద భయం అనే కాన్సెప్ట్ తో చిత్రాన్ని నిర్మించామనిఅన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా చిత్రం ఉండబోతోంది, స్వచ్ఛమైన ప్రేమ కథాచిత్రం, అలాగే ఫ్యామిలీతో కలిసి చూసేలా చిత్రం ఉండనుందని, అలాగే బాహుబలి వంటి చిత్రాల్లో నటించాలని ఉందిఅన్నారు. మంచి కథ దొరికితే మల్టీ స్టారర్ చిత్రాల్లో తప్పకుండా నటిస్తానని,చిరంజీవి,రజనీకాంత్ లాంటి వారితో నటించాలని కోరిక ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



పెనుకొండ, ఆగస్టు 18, మనంన్యూస్: మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండ మండలంలోని గుట్టూరు పంచాయతీ పరిధిలోని అమ్మవారిపల్లి కియా కార్ల కంపెనీ ప్రధాన మెయిన్ గేటు నందు ఫిష్ ఆంధ్ర డైలీస్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యే శంకర్ నారాయణ, రాష్ట్ర ఫీజు నియంత్రణ మండల చైర్మన్ ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ కార్తీక్, యూనిట్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రా



ష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర- ఫిట్ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. స్థానికంగా దొరికే చేపలు స్థానిక ప్రజల అవసరాలకు వినియోగించుకోవాలన్నదే ఫిష్ ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఫిష్ ఆంధ్ర స్టోర్ ఏర్పాటు చేయడం లబ్ధిదారులకు సులభతరం చేయడానికి ప్రభుత్వం సరళీకత అప్లికేషన్ ప్రక్రియ తీసుకురావడం జరిగిందని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మరియు మహిళలకు 60 శాతం సబ్సిడీతో మత్స్య శాఖ ఆధ్వర్యంలో రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చేపలు తినడం వల్ల మంచి పోషకాహారం లభిస్తుందని తెలిపారు. గుండె జబ్బులు, మధుమేహం తగ్గుముఖం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధికారి, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ శివశంకరప్ప, ఎంపీపీ గీతా రామమోహన్ రెడ్డి, ఇస్లాపురం సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, జడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శీన, ముత్యాలు, శ్రీకాంత్ రెడ్డి, రిజ్వాన్, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లోను వైయస్సార్సీపీదే గెలుపు

- జాతీయ సర్వేలు అన్ని అదే చెబుతున్నాయి
- 2019 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుపొందుతాం
- చంద్రబాబు పచ్చి అబద్దాలు ప్రచారాలు చేస్తున్నాడు
- గడప గడపలో ప్రజల నుంచి విశేష ఆదరణ
- ఉరవకొండ ఇన్‌చార్జ్, వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య



బెలుగుప్ప, ఆగస్టు 18, మనంన్యూస్ : రాష్ట్రంలో 2024లో జరిగే ఎన్నికల్లోనూ వైస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమని ఉరవకొండ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య తెలిపారు. విడపనకల్లు మండలం మాళాపురం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపి తలారి రంగయ్య ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. అదే విదంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ పతకాల ద్వారా లబ్దిపొందిన మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనం తరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవలే జాతీయ సర్వే సంస్థలైన ఈటిజి-టైమ్స్ నౌ సంస్థలు నిర్వహించిన సంయుక్త సర్వేలో రాష్టంలో 51 శాతానికి పైగా ప్రజలు వైఎస్సార్సీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తేలిందన్నారు.దింతో జగన్మోహన్ రెడ్డి చెబుతున్నట్లుగా వై నాట్ 175 సాధ్యమే అన్నారు. 24 నుంచి 25 పార్లమెంట్ స్థానాలు కూడా గెలుచుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. మేము ప్రజలకు మంచి చేసి నిజాయితీగా మద్దతు అడుగుతున్నామన్నారు. కానీ చంద్రబాబు మాత్రం కేవలం అబద్దాలనే ఆధారంగా ప్రజల్లోకి వెళుతున్నాడని విమర్శించారు. ఎంతసేపు జగన్మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేయడమే ఎజెండాగా చేసుకుని తండ్రీకొడులులు, ఒక దత్త నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని చంద్రబాబు అండ్ కోకు ఈ సారి మరింత గట్టిగా బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరో వైపు గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళుతున్న తమకు వారి నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఇంటింటి వద్ద ప్రజలు చెప్పే మాటలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఉన్న అభిమానాన్ని చూపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పవతి, జెడ్పిటిసి హనుమంతు, వైస్ ఎంపిపి సునీత, వైయస్సార్సీపీ నాయకులు కరణం భీమరెడ్డి, ఎంపిటిసి తిమ్మరాజు యాదవ్, కొట్టాలపల్లి సర్పంచ్ రామాంజనేయులు, ఎస్సి సెల్ నాయకుడు విడపనకల్లు సుంకన్న, శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హేమవతి, డోనేకల్లు రమేష్, పాల్తూరు రాజశేఖర్, పెంచలపాడు కేశన్న, చిట్టిబాబు, మాళాపురం గ్రామ నాయకులు రామాంజనేయులు, ఓబులప్ప, ప్రకాష్ గౌడ్, వెంకటేష్, ఓబులేసు, నాగరాజు, నాగన్న గౌడ్, జయరామ్, బాలు, శ్రీరాములు, జగన్నాథ్, బుసప్ప, గజేంద్ర, కొట్టాలపల్లి ధనుంజయ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నడకమార్గాల్లో దుకాణదారులకు పలు సూచనలు



తిరుపతి(టీటీడీ), ఆగస్ట్ 18, మనం న్యూస్: నడక మార్గాల్లో క్రూరమృగాల కదలికల నేపథ్యంలో భక్తుల భద్రత దృష్ట్యా దుకాణదారులకు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి పలు సూచనలు చేశారు. తిరుపతిలోని పరిపాలనా భవనంలో పోలీసు, అటవీ, ఎస్టేట్, ఆరోగ్య శాఖ అధికారులతోపాటు దుకాణాల నిర్వాహకులతో ఈవో శుక్రవారం సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నడకమార్గాల్లో విక్రయాలకు సంబంధించి అటవీ, ఎస్టేట్, ఆరోగ్యశాఖల అధికారులతో పాటు పలువురు భక్తులు పలు సూచనలు చేసినట్టు చెప్పారు. అలిపిరి నడక మార్గంలో వందకు పైగా తినుబండారాలు విక్రయించే దుకాణాలు ఉన్నాయని, వీటిలో ఇకపై పండ్లు, కూరగాయలు విక్రయించరాదని సూచించారు. భక్తులు వీటిని కొనుగోలు చేసి సాధు జంతువులకు తినిపించడం వల్ల వాటి రాక పెరుగుతోందని, ఈ జంతువుల కోసం క్రూరమృగాలు అటువైపు వచ్చి భక్తులపై దాడి చేస్తున్నాయని వివరించారు. అన్ని దుకాణాల వద్ద తడి చెతను, పొడి చెత్తను వేరువేరుగా చెత్తకుండీల్లో వేయాలని, అలా చేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నడక మార్గంలో రోజుకు రెండు నుండి మూడు టన్నుల చెత్త పోగవుతోందని, వీటిని ఆరోగ్య శాఖ సిబ్బంది క్రమం తప్పకుండా తొలగిస్తున్నారని చెప్పారు. భద్రతా చర్యల్లో భాగంగా నడకదారి పొడవునా సిసికెమరాలు ఏర్పాటు చేస్తామన్నారు. తినుబండారాల దుకాణదారులు ఎఫ్ఎస్ఎస్ఐ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. క్రూరమృగాల జాడ కనిపిస్తే వెంటనే తెలిపేందుకు వీలుగా అటవీ, ఆరోగ్య, విజిలెన్స్ విభాగాల అధికారుల ఫోన్ నంబర్లు ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మునిరామయ్య, సిసిఎఫ్ నాగేశ్వరరావు, టీటీడీ ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతి డిఎఫ్వో సతీష్, టీటీడీ డిఎఫ్వో శ్రీనివాస్, ఎస్టేట్ ప్రత్యేకాధికారి మల్లికార్జున, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఇఇ సురేంద్రనాథ్రెడ్డి, డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, విజివోలు బాలిరెడ్డి, గిరిధర్రావు తదితరులు పాల్గొన్నారు.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్



(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తు సమకూర్చడానికి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని తెలిపారు. విఐటి లాంటి విద్యాసంస్థలు విద్యార్థులకు మంచి భవిష్యత్తు సమకూరుస్తున్నాయని, ఇలాంటి సంస్థ ఉత్తర భారత దేశంలో కూడా రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీనికి ముందు విఐటి వ్యవస్థాపకులు, ఛాన్స్ లర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ దేశంలో పాఠశాల విద్య వరకు బాగా నడుస్తోందని, ఉన్నత విద్యతో ముందుకు వెళ్లడానికి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. మన దేశంలో 50శాతం లోపు మందికే విద్య లభిస్తోందని అన్నారు. విద్యా రంగాల్లో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. విద్య కోసం బ్యాంకు రుణాలు తీసుకున్నవారికి కనీసం వడ్డీ అయినా ప్రభుత్వాలు భరించే విధంగా ఉండాలని సూచించారు. వైద్య విద్య అభ్యసించడానికి ఏడాదికి 20లక్షల మంది ఆకాంక్షిస్తున్నా, ప్రభుత్వం 7లక్షల మందికి మాత్రమే అవకాశం కల్పిస్తోందని అన్నారు. మిగిలిన వారు విదేశాలకు వెళ్లి చదువుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తప్ప అన్ని దేశాలకు విద్య కోసం వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. మన దేశంలో ఏడాదికి ఒక కాలేజీలో 250మందికి పరిమితం చేస్తున్నారని, యూకేలో 400 మందిని చైనాలో 600మందిని అనుమతిస్తున్నారని తెలిపారు. ఇంకావిప్రో గ్లోబల్ హెడ్ సంజీవ్ జైన్ ప్రశంసిందారు. స్నాతకోత్సవంలో 65మందికి గోల్ మెడల్స్ అందజేశారు. ఇంకా యూజీ, పీజీకి చెందిన 8619మంది పట్టభద్రులకు పట్టాలను అందజేశారు. మరో 278మంది రీసెర్చి గ్రాడ్యుయేట్లకు పట్టాలని అందజేశారు.

# శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అనంతపై విమర్శలా ?

- డంపింగ్ యార్డ్ పరిశీలనకు అఖిలపక్షం సిద్ధమా
- రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాభి



అనంతపురం రూరల్, ఆగస్టు 18, మనంన్యూస్ : రాజీవ్ కాలనీ పంచాయతీ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాభి పేర్కొన్నారు. రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాభి, మాజీ సర్పంచ్ హుస్సేన్, వైసిపి నాయకులు అంజి, పసలూరు ఓబులేసు లతో కలసి డంపింగ్ యార్డ్ ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి దష్టికి తాము తీసుకు వెళ్లిన ఒక్కరోజు కూడా డంపింగ్ యార్డును ఆయన పరిశీలించలేదని విమర్శించారు. రాజీవ్ కాలనీ ఏర్పడక ముందు నుండి డంపింగ్ యార్డ్ సమస్యతో ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 50 ఏళ్లుగా రాజీవ్ కాలనీ పంచాయతీ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు డంపింగ్ యార్డ్ వల్ల ఇబ్బంది పడుతున్నా ఏ ఒక్క ప్రజా ప్రతినిధి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టలేదన్నారు. అయితే అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి దష్టికి గత ఎన్నికల సమయంలో సమస్యను తీసుకువెళ్లగా అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డ్ తరలింపునకు అవసరమైన భూమిని గుర్తించ ప్రయత్నం చేయగా అనువైన భూమి లభించకపోవడం, భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల ప్రజలు తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ వద్దని వ్యతిరేకించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా వినూత్నంగా ఆలోచించి బయో మైనింగ్ ప్లాంటును ఏర్పాటు చేయించి ఎన్నో ఏళ్లుగా గుట్టలుగా ఉన్న వ్యర్థాలను ఎరువుగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే 13 ఎకరాలలో ఉన్న డంపింగ్ యార్డులో 10 ఎకరాలకు పైగా వ్యర్థాలను ఎరువులుగా మార్చి శుభ్రం చేయడం జరిగిందన్నారు. మిగిలిన 3 ఎకరాలలోని వ్యర్థాలను కూడా త్వరలోనే తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ఏమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై టిడిపి నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నేతలు చేయలేని పనులను ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి చేస్తుం టే చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. డంపింగ్ యార్డులో వ్యర్థాల తొలగింపు పూర్తి అయ్యిందో లేదు చూసేందుకు అఖిలపక్షం రావాలని వారు సవాలు వేశారు. ఇప్పటికైనా దిగజారుడు రాజకీయాలు ప్రతిపక్ష నేతలు మానుకోవాలని వారు సూచించారు.

## శ్రీకష్ణదేవరాయల విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

- భూమి పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే



కదిరి, ఆగస్టు 18, మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దా రెడ్డి, నంబులపూలకుంట మండలం, గూటిబైలు గ్రామం తిమ్మమ్మమర్రిమాను ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కష్ణదేవరాయల విగ్రహ నిర్మాణానికి జరిగిన భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. మొదట శ్రీ తిమ్మమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ. రాబోయే తరాలకు రాయలవారి చరిత్రను తెలియజేసే విధంగా చేపట్టిన విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులను అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతాన్ని టూరిజంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున అభివద్ధి చేస్తామని ఈ ప్రాంతానికి టూరిస్టులు వచ్చేందుకు వీలుగా రవాణా, టెల్, తదితర మౌలిక వసతులు, వాటిని ప్రభుత్వం తరపునుండి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతాలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపటామని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత తిమ్మమ్మమర్రిమాను ప్రత్యేక పంచాయతీని చేశామని, దాదాపు కోటి రూపాయలకు పైగా వెక్షించి దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారిని నిర్మించామన్నారు. అంతేకాకుండా సిమెంట్ కాంక్రీట్ రోడ్లను వేయగలిగామని తెలియజేశారు. టూరిజం భవనం ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్నా కూడా టూరిస్టులకు అందుబాటులోకి రాలేదని, రాబోయే రెండు మూడు మాసాలలో వీటిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. టూరిజంగా తిమ్మమ్మ మర్రిమాను ప్రభుత్వం నుండి ఏ విధంగా అయితే అభివద్ధి చేయాలో అన్ని రకాలుగా అభివద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రీకష్ణదేవరాయ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

- గడప గడపకు మన ప్రభుత్వంలో బి.వై. రామయ్య, కాటసాని
- 19వ వార్డులో దిగ్విజయంగా ముగింపు
- సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపు
- ప్రజల్లో విశేష స్పందన, వైసిపి శ్రేణుల్లో నూతనోత్సాహం





కల్లూరు ఆగస్టు 18, మనం న్యూస్ : రాష్ట్రంలో సంక్షేమం, అభివద్ధిలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తోన్న వైయస్ఆర్ సిపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని వైయస్ఆర్ సిపి జిల్లాల అధ్యక్షులు, మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం 19వ వార్డు 48వ సచివాలయ పరిధి సోమిశెట్టి నగర్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వై. రామయ్య మాట్లాడుతూ '19వ వార్డు పరిధి చాలా ఎక్కువ, అందులో దాదాపు అన్ని నూతన కాలనీలే అయినా మౌలిక సదుపాయాలు వేగంగా కల్పిస్తున్నట్లు' తెలిపారు. గత ప్రభుత్వం మౌలిక సదుపాయాలు గాలికి వదిలేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 19వ వార్డులో ఏకపక్షంగా వైయస్ఆర్ సిపికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని ధీమా వ్యక్తంచేశారు. అలాగే 19వ వార్డులో గ.గ.మ.ప్ర. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్పొరేటర్లకు, నాయకులకు, అధికారులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకి, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలి

మరో 8 నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు వైయస్ఆర్ సిపి శ్రేణులకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గత నాలుగేళ్లుగా జరిగిన అభివద్ధి, సంక్షేమమే తమ ఆయుధాలుగా మార్చుకోవాలన్నారు. అందరూ ప్రజల్లో ఉంటూ సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దష్టికి తీసుకోరావాలని పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కోరారు. 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.2 కోట్లను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేస్తామని తెలిపారు.

### దిగ్విజయంగా గడప గడపకూ ప్రభుత్వం

మేయర్ బి.వై. రామయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం శుక్రవారం దిగ్విజయంగా ముగిసింది. రెండు వారాల పాటు కార్యక్రమం కొనసాగింది. 5 సచివాలయ పరిధుల్లో ప్రతి ఇంటికి వెళ్ళిన మేయర్, ఎమ్మెల్యేను ప్రజలు ఘనస్వాగతం పలికారు. వారితో కాసేపు అప్యాయంగా మాట్లాడారు. కాగ గతంలో 19వ వార్డు అభివద్ధిపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల్లో తిరగాలని అనేక విమర్శలు చేసినప్పటికీ, పత్రికల కథనాలు వచ్చినప్పటికీ గడప గడపకూ మన కార్యక్రమానికి వచ్చిన విశేష స్పందనతో అవన్నీ అసత్యాలే అని తేటతెల్లమైంది. దీంతో వార్డు నాయకుల్లో నూతనోత్సాహం నెలకొంది. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నారయణ రెడ్డి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ట్యాప్ ఇంస్పెక్టర్ రఫీక్, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు, నాయకులు కనికే శివరాం, అక్కిమి హనుమంత్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, బాలచంద్ర రెడ్డి, అనిల్ కుమార్, సామన్న, సంతోష్, చిన్న, శ్రీను, తిరుపాలు, మధు, సుభాషిణి, నిర్మల, కిరణ్, మున్సిపల్ సిబ్బంది నర్సింహులు, మద్దయ్య, ఇబ్రహీం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమను వర్ణించి మనిషిని తీర్చిదిద్దే మహాకావ్యం శ్రీమద్రామాయణం

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే
- బూరాన్ దొడ్డిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



కర్నూలు, ఆగస్టు 18. మనం న్యూస్: మహిమను వర్ణించి, మనిషిని తీర్చిదిద్దే మహాకావ్యం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో సి.బెళగళ్ మండలం, బూరాన్ దొడ్డి గ్రామంలోని శ్రీ శివరామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాటాడుతూ శ్రీమద్రామాయణం లేకపోతే మనిషికి ఆదర్శమే లేదని, అటువంటి మహాకావ్యాన్ని అందరూ చదివి ఆచరించి ఆదర్శ మానవులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెలుగు రామాంజనేయులు, ఆలయ ధర్మకర్త రెడ్డిగారి విరూపాక్ష రెడ్డి, ఆలయ అర్చకులు హరికష్ణారావు, తితిదే ధర్మాచార్యులు రెడ్డిగారి సోమేశ్వర రెడ్డి, ఆర్. శ్రీధర రెడ్డి, బోయ శ్రీరాములు, కుమ్మరి వెంకటేశ్వర్లు, వడ్ల రంగాచారి, చాకలి రామారావు, గొల్ల చమురుగోపాల్, వడ్డె గిడ్డయ్య, వడ్డె రంగస్వామి, లింగప్పగారి నాగేశ్, బి.టి. వెంకటేశ్, ఎల్.రాజు, ఉప్పరి ఉపేంద్ర, గోవిందుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన అధ్యక్షులను ప్రకటించిన పురందేశ్వరి



అమరావతి, ఆగస్టు 18. (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ బీ జేపీ నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రకటించారు. మొత్తం 26 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శులుగా కాశీ విశ్వనాథరాజు, బిట్ర శివన్నారాయణ, దయాకర్‌రెడ్డి, తపనా చౌదరి పేర్లను ఎంపిక చేశారు. మాధవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్రాజుతో పాటు మరో 11 మంది బీజేపీ ఉపాధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. కాగా, బీజేపీ కార్యదర్శులుగా మరో పది మందికి అవకాశం దక్కింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కమిటీ, పలు మోర్చాల అధ్యక్షుల పేర్లను సైతం పురందేశ్వరి వెల్లడించారు. బీజేపీ అధికార ప్రతినిధులుగా ఏడుగురికి అవకాశం కల్పించారు.

### మోర్చాల నూతన అధ్యక్షులు వీరే..

బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు- మిట్టా వంశీ
బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు- నిర్మలా కిశోర్
బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు- కుమారస్వామి
బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు- గుడిసె దేవానంద్
బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు- గోపీ శ్రీనివాస్,
బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు- ఉమా మహేశ్వరరావు
బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడు- షేక్ బాజీ
బీజేపీ మీడియా ఇన్చార్జి-పాతూరి నాగభూషణం

## ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించండి

- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన




కర్నూలు, ఆగస్టు, 18 మనం న్యూస్ :ఉద్యోగుల సమస్యలకు సంబంధించి వచ్చిన ప్రతి ఒక్క అర్జీని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఉద్యోగుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీల తరహాలోనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని రిజిస్టర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ఆన్లైన్‌లో నమోదు చేసే అవకాశం లేనందున వారి అర్జీలను రిజిస్టర్‌లో నమోదు చేసి పంపాలని డిఆర్వోను ఆదేశించారు.... వచ్చిన అర్జీలకు సంబంధించి ఒక గ్రీవెన్స్ రిజిస్టర్ నిర్వహిస్తూ, ఏ శాఖకు ఎన్ని గ్రీవెన్స్ లు పంపించడం జరిగిందన్న విషయాలను కూడా అందులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, పరిష్కారానికి వీలులేని అర్జీలకు ఏ కారణంతో పరిష్కరించలేకపోయామో తెలుపుతూ ఎండార్స్మెంటును అర్జీదారునికి కచ్చితంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక వేళ అర్జీలను జిల్లా స్థాయిలో కాకుండా ఆ పై అధికారులు పరిష్కరించాల్సి ఉంటే వాటిని పై అధికారులకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు.. అలాకాకుండా నా పరిధిలో లేదు, పై అధికారులను కలవండి అని చెప్పకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఆయా శాఖలో ఉన్న అడ్మినిస్ట్రేషన్ సెక్షన్‌లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉద్యోగుల హక్కులకు భంగం వాటిల్లకుండా న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. మీ వాళ్ళకు మీరు చేయలేనప్పుడు ఇక ప్రజలకు ఏం చేయగలమని కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఉద్యోగుల స్పందనలో ఎక్కువగా రెవెన్యూ, వైద్యం, విద్య, సాంఘిక సంక్షేమ శాఖల నుండి ఉద్యోగులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ వి.నాగేశ్వరరావు, జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## 22న సిడిఎంఏ ఎదుట ధర్నాని విజయవంతం చేయండి




కర్నూలు, ఆగస్టు 18. మనం న్యూస్: మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసం ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆగస్టు 22న విజయవాడలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప మున్సిపల్ కార్మికుల సమావేశంలో కార్మికులకు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ మునిప్ప మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు చర్చలకు పరిమితం తప్ప పరిష్కారం కావడంలేదని మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ సమస్యలు పర్మెంటు చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ వైపు ఆలోచించడం లేదని గత జులై మాసంలో సమ్మె జరిగిన సమ్మె సమస్యలపై స్పందించలేదు ముఖ్యమంత్రి అర్జీలు తీసుకొని 50 రోజులు దాటిన కార్మికులకు పిఎఫ్ ఈ సమస్యలు ఎక్కడ పరిష్కారం కావడం లేదని పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు తెరవలేదని కరోనా విపత్తుల్లో ప్రాణాలు తెగించి పనిచేసే మరణించిన కార్మికులకు ఇంతవరకు ఎక్స్రేషన్ కానుక కూడా కనీసం సంతాపాన్ని కూడా ప్రకటించకపోవడం పారిశుద్ధ వత్తిని కార్మికులను అవమానించడం అని యూనియన్ అన్నారు 2 ఏండ్ల దాటిన సరెండర్ లీవ్ పర్మినెంట్గా కార్మికులకు అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంనికి పరకాస్తా అన్నారు స్కూల్ స్వీపర్లకు టాయిలెట్ వర్కర్స్ కు నగర జామీలకు కనీస వేతనాలు అందకుండగా దగా చేస్తున్నారని ప్రాంతీయ కార్యాలయం పిఎఫ్‌లు సమస్యలపై పరిష్కరించాలని టైం స్కేల్ కార్మికులకు పర్మిట్ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్లం మద్దిలేటి డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అయ్యారాజు పాల్గొన్నారు

## హక్కుల కోసం పోరాట బాట పట్టాలి



కర్నూలు, ఆగస్టు 18. మనం న్యూస్: కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా కార్మికుల విస్తత సమావేశం మేస్త్రి ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రామిక మహిళా కర్నూలు జిల్లా కన్వీనర్ పి. నిర్మల మాట్లాడుతూ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఎలాంటి రక్షణ చట్టాలు లేవని ,వారికి లైసెన్సులుగాని గుర్తింపు కార్డులు లేవని, దుమ్ముకు దూలికి రోజు పనిచేస్తూ అనారోగ్యాల పాలై చనిపోతున్న పట్టించుకునే వారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు వందలాది మంది పనిచేస్తున్న మహిళలకు కనీసం మరుగుదొడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యం కూడా కల్పించడం లేకపోవడం చూస్తుంటే మార్కెట్ యార్డ్ పాలకమండలి మహిళల పట్ల ఎలాంటి వివక్షత చూపుతుందో అర్థం అవుతుందని అన్నారు అందుకే మహిళా కార్మికులు హక్కుల కోసం మౌలిక సదుపాయాల కోసం మహిళా కార్మికులు పోరాట బాట పట్టాలని పిలుపునిచ్చారు మార్కెట్ యార్డు యూనియన్ల గౌరవ అధ్యక్షుడు టి.రాముడు. సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నరసింహులు, సిహెచ్ .సాయి బాబా గార్లు మాట్లాడుతూ మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని, మహిళ కార్మికులకు మార్కెట్ యార్డ్ కమిటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, నారాయణమ్మ కన్వీనర్ గా పదిమంది మహిళా కార్మికులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం పై డిమాండ్లను పరిష్కరించాలని మార్కెట్ యార్డు సెక్రెటరీ గోవిందు కి సిఐటియు నాయకులు నూతన కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు కోతమాలి యూనియన్ నాయకులు వెంకటస్వామి,వలి, వెంకటేశ్వర్లు, త్యాగరాజు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## రాజగోపురం నిత్య అన్నదానం కొరకు విరాళం



కౌతాళం, ఆగస్టు 18 (మనం న్యూస్): కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు రూ. 1,01,116/- మరియు శాశ్వత అన్నదానం కొరకు ? 1,02,000/- కల్లుదేవకుంట (మంత్రాలయం మండలం) వాస్తవ్యులు కల్లుదేవకుంట విఖ్యాత రెడ్డి కుటుంబ సభ్యులు విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపప్రధాని అర్చకులు పూజన్న స్వామి, ఉమేష్ స్వామి, మరియు దేవస్థాన సిబ్బంది ఉమేష్ పాల్గొన్నారు.

## పగటి పూట దోమకాటు పట్ల ప్రజలు అప్రమత్తతతో మెలగాలి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన




కర్నూలు, ఆగస్టు, 18. మనం న్యూస్ : పగటి పూట దోమ కాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి సజన ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మంచి నీటిని నిల్వఉంచుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు.. మంచి నీటిలో పెరిగే దోమల వల్లే డెంగ్యూ వస్తోందని, ముఖ్యంగా అర్బన్ ఏరియాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. .ఇంటిలోపల కానీ, ఇంటి బయటకానీ మంచి నీటి నిల్వలకు సంబంధించి తగిన జాగ్రతలు పాటించాలన్నారు. నిల్వ ఉంచుకున్న మంచి నీటి నిల్వలపై మూతలు మూసి ఉంచేలా చూడా లన్నారు. ప్రతి శుక్రవారం ''ఫ్రైడే - డ్రైడే''ను పాటించి దోమల నివారణకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు.. మండల స్థాయి స్పెషల్ అధికారులు పర్యటనల కు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా ప్రజలకు ఈ అంశాలపై అవగా హన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు తెలి యజేయాలన్నారు. మంచి నీటిలో ఉత్పత్తి చెందే దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వచ్చే అవకాశం ఉందని, అలాగే పగటి పూట దోమ కాటు వల్ల రోగ నిరోధక శక్తి తగ్గి అనారోగ్య బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలకు విస్తత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ ఎస్వి. నాగేశ్వరరావు, డిఎం హెచ్ఓ రామగిడ్డయ్య, మలేరియా నియంత్రణ అధికారి నూక రాజు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్నకు తోడుగా అక్కా చెల్లెమ్మలకు అండగా'

- మురళీధర్ రెడ్డి





పత్తికొండ, ఆగస్టు 18 మనం న్యూస్ : జగనన్నకు తోడుగా అక్కా చెల్లెమ్మలకు అండగా నాలుగో బ్యాచ్ కుట్టు శిక్షణ శిబిరం తేరు బజార్ పోచిమిరెడ్డి సేవాదళ్ కార్యాలయం నందు శుక్రవారం పోచిమి రెడ్డి మురళీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ శిక్షణ తరగతులకు హాజరైన 200 మంది మహిళలను ఉద్దేశించి పోచి మిరెడ్డి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు తోడుగా అక్క చెల్లెమ్మలకు అండగా పోచి మిరెడ్డి సేవాదళ్ సంస్థ పనిచేస్తుందని పట్టణంలో ఇప్పటికే నిరుపేద మహిళలకు 400 మందికి కుట్టు మిషన్ శిక్షణలు నేర్పించి వారికి సంస్థ ద్వారా కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు పోచిమి రెడ్డి సేవాదళ్ సంస్థలో మహిళలకు కేటాయించిన సమయాలలో అక్కా చెల్లెమ్మలు క్రమశిక్ష ణతో వారికి కేటాయించిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలకు వచ్చి కు ట్టు శిక్షణ నేర్చుకోవాలని శిక్షణ కేంద్రాలలో ప్రతి ఒక్క రు 85 శాతం హాజరు కచ్చితంగా ఉండాలని అలాంటి వారికే కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు, నా అక్కా చెల్లెమ్మలు ఒకరిపై ఆధారపడకుండా సొంత కాళ్ళ పై జీవించాలని ఉద్దేశంతో పోచిమి రెడ్డి సేవాదళ్ సంస్థ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు అక్క చెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా పోచి మి రెడ్డి సేవాదళ్ సంస్థ అండగా ఉంటుందని ఆ యన మహిళలకు భరోసా ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో ఎంపిటిసి దేవరగట్టు లక్ష్మి, వార్డు మెం బర్లు లైట్ నాగరాజు,బోడా సావిత్రి, మాజీ ఉప సర్పంచ్ కె.కోటే శ్వరరావు,గోవిం దరాజు,మాజీ ఎంపీటీసీ గణపతి, చక్కరాళ్ల కాంత రెడ్డి,పులికొండ రామానాయుడు, పోచిమిరెడ్డి సేవాదళ్ సంస్థ సభ్యు లు, కుట్టు శిక్షణ తీసుకునే మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి శుభకార్యాలు



మహానంది, ఆగస్టు18, మనం న్యూస్ : నేటినుండి శుభకార్యాలు ప్రారంభం కానున్నట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని శుక్రవారం తెలిపారు. ఆశాడా మాసం, అధిక శ్రావణ మాసం రావడంతో రెండు నెలలు శుభకార్యాలకు బ్రేక్ పడింది. నేటి నుంచి(19వ తేదీ నుండి) శుభకార్యాలు డిసెంబర్ 31 వరకు వివాహాలు, గహ ప్రవేశాలు, తదితర శుభకార్యాలు జరుగుతాయన్నారు.

## దేవినేని అవినాశ్ ఇంటికి వెళ్లిన జగన్



విజయవాడ, ఆగస్టు 18, (మనం న్యూస్): విజయవాడలో హయత్ ప్లేస్ హోటల్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం వైఎస్ జగన్ వైసిపి నేత దేవినేని అవినశ్ ఇంటిని సందర్శించారు. గుణదలలోని తమ నివాసానికి రావాల్సిందిగా విజయవాడ ఈస్ట్ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త దేవినేని అవినాష్ కోరడంతో ముఖ్యమంత్రి ఆయన నివాసానికి వెళ్లారు. అవినాష్ కుటుంబ సభ్యులతో ముచ్చటించిన అనంతరం అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఈస్ట్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు సీఎంకు ఘన స్వాగతం పలికారు.

## సీఎంను కలిసిన నూతన ఎమ్మెల్సీలు



తాడేపల్లి: ఆగస్టు 18, (మనం న్యూస్): ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని నూతన ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకా రం చేసిన కర్రి పద్మశ్రీ, డాక్టర్ కుంభా రవిబాబు కలిశారు. గవర్నర్ కోటాలో ఏపీ శాసనమండలి సభ్యులుగా నియమితులైన పద్మశ్రీ, రవిబాబు శుక్రవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వీరిని సీఎం వైయస్ జగన్ అభినందించారు.

## కోర్టు వాయిదాకు హాజరైన టీడీపీ నాయకులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 18, మనం న్యూస్: నారా లోకేష్ ఫిబ్రవరి 17వ తారీఖున శ్రీకాళహస్తి పట్టణంలో యువ గళం పాదయాత్ర సందర్భంగా పోలీసులు టీడీపీ నేతలపై కేసు నమోదు చేశారు. బారి కేడ్లను అడ్డంగా పెట్టడంతో వాటిని నెట్టి వేసినట్లు పోలీసు విధులను అడ్డుకున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడం జరిగింది.శుక్రవారం శ్రీకాళహస్తి కోర్టులో కేసుకు సంబంధిం చిన మొదటి వాయిదాకి న్యాయవాదులతో కలిసి తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కంటా రమేష్, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, పార్లమెంటు బీసీ కార్యవర్గ కార్యదర్శి భాస్కర్ గౌడ్, నివేజకవర్గ బిసి ప్రధాన కార్యదర్శి ముని రాజు యాదవ్, పట్టణపార్టీ యువతఅధ్యక్షులు కిట్టు తదితరులు హాజరయ్యారు.న్యాయవాది జై సారధి కుమార్ వీరి తరపు న్యాయ వాది గా పర్యవేక్షించారు.

## మణిపూర్‌లో చల్లారని హింస

- మరో ముగ్గురిని కాల్చివేసిన దుండగులు

ఇంఫాల్, ఆగస్టు 18 :మణిపూర్‌లో నాగాల ప్రాబల్యం అధికంగా ఉన్న ఉఖ్రుల్ జిల్లాలోని ఒక గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన తాజా ఘర్షణల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో హింసాకాండ చెలరేగడం ఇదే మొదటిసారి. ఉఖ్రుల్ పోలీసు స్టేషన్ పరిధిలోని తోవల్లై కుకీ గ్రామంలో తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘర్షణ చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామాన్ని కాపలా కాసేందుకు నియమించుకున్న ముగ్గురు వ్యక్తులు ఈ ఘర్షణలో మరణించినట్లు ఉఖ్రుల్ ఎస్పి నింగ్‌షేమ్ వాషుమ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న హింసాకాండకు సంబంధించిందే ఈ ఘటన కూడానని ఆయన చెప్పారు. గ్రామంలోకి చొరబడిన దుండగులు గ్రామంలో పహరా కాస్తున్న ముగ్గురు వ్యక్తులను కాల్చి చంపారని ఆయన చెప్పారు. ప్రస్తుతం అక్కడకు సైన్యం, పోలీసు సిబ్బంది చేరుకున్నారని ఆయన తెలిపారు. ఇది చాలా మారుమూల గ్రామమని, సమీప సెక్యూరిటీ పోస్టు సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉందని ఆయన వివరించారు. అందుకే భద్రతా సిబ్బంది ఆ గ్రామంలో ఆ సమయంలో లేరని ఆయన తెలిపారు.

# చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం...

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం
- రూ.750 కోట్లతో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం పనులు
- రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి
- రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే అనంత స్పష్టీకరణ



అనంతపురం, ఆగస్టు 18, (మనం న్యూస్): చంద్రబాబు మాదిరి కపట హామీలను చెప్పి మభ్యపెట్టడం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి తెలియదని, చెప్పిందే చేయడం.. చేసేదే చెప్పడం ముఖ్యమంత్రి నైజం అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్య, వైద్యంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చారన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఎలా ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలో ఆలోచిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసినా ప్రజల కోసం చేసింది ఎం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం, ప్రతిపక్షంలోకి రాగానే నీతులు చెప్పడం చంద్రబాబు నైజం అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో 600 హామీలను చెప్పి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకపోగా మ్యానిఫెస్టోనే లేకుండా చేసిన ఘనుడు చంద్రబాబు అని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

### రూ.750 కోట్లతో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం పనులు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో ఎన్నడూ లేని విధంగా రూ.750 కోట్లతో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం పనులను చేపట్టాం అని స్పష్టం చేశారు. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు చిన్న చిన్న సందుల్లో సైతం సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లను అభివృద్ధి చేశామన్నారు. అంతేకాకుండా నాడు నేడు పథకం ద్వారా రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రిని అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు.

### డంప్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం..

డంప్ యార్డ్‌లోని వ్యర్థాన్ని తొలగించడం అసాధ్యం కనుక బయోమైనింగ్ ప్లాంట్ ద్వారా వ్యర్థాన్ని రీసైక్లింగ్ పద్ధతి ద్వారా పరిష్కరించబడుతున్నదన్నారు. ఇప్పటికే బయోమైనింగ్ ప్లాంట్ ద్వారా దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాన్ని తొలగించాం, త్వరలోనే మరోమారు పనులను చేపడుతామని స్పష్టం చేశారు.

### కలహాలకు, కమిషన్లకే పరిమితమైన టిడిపి నాయకులు.

201419 వరకు టీడీపీ అధికారంలో ఉన్నా అనంతపురం నగరానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రశాంతతకు నిలయమైన అనంతపురం నగరాన్ని కలహాలకి నిలయంగా మార్చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ ఆధిపత్యంతో అభివృద్ధిని నాశనం చేసారని విమర్శించారు. 2019 ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కలహాలకు తావులేకుండా నగర అభివృద్ధే ధ్యేయంగా సమిష్టిగా పనిచేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఇప్పటికే దాదాపు అన్ని హామీలను అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రలేఖ, ఎస్సి సెల్ నగర అధ్యక్షుడు సాకే కుళ్ళాయి స్వామి, సచివాలయ కన్వీర్లు శోభన్, సురేష్, నాయకులు ముత్యాలప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి అన్ని వర్గాల ఆదరణ లభిస్తోంది

- ఇద్దరు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం
- అవకాశం ఉన్న అన్నిచోట్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వైసీపీ పెద్ద పీట
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి, ఆగస్టు 18, (మనం న్యూస్): అవకాశం ఉన్న అన్ని చోట్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వైసీపీ పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అందుకే వైసీపీకి ఆయా వర్గాల ఆదరణ లభిస్తోందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. కర్రి పద్మశ్రీ, కుంభా రవిబాబు చేత మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇవాళ్టితో శాసన మండలి సభ్యుల నియామక అంకం పూర్తయ్యిందన్నారు. మత్స్యకార కుటుంబం నుంచి కర్రి పద్మశ్రీ, ఎస్టీ నుంచి కుంభా రవిబాబుకు అవకాశం కల్పించారన్నారు. మొత్తం 43 ఎమ్మెల్సీ ఖాళీల్లో 18 మంది బీసీలు, 6 గురు ఎస్సీలు, నలుగురు మైనారిటీలు, ఒక ఎస్టీ అభ్యర్థికి జగన్ అవకాశం కల్పించారని చెప్పారు. సమాజ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న నాయకుడు వైఎస్ జగన్ అని.. ఈ పంథాను వైసీపీ కొనసాగిస్తుందని అన్నారు. ఎంపికైన సభ్యులు తమ వర్గాల, సమాజ అభ్యున్నతి కోసం పని చేస్తారని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కుంభా రవి, కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. తమకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఇచ్చిన బాధ్యతను తాము తూ.చ. తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చట్ట సభల ద్వారా గొంతు వినిపించే అవకాశం ఇచ్చారని.. ఆధునిక సామాజిక సంస్కర్త వైఎస్ జగన్ అని కొనియాడారు. విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 75 ఏళ్ళ తర్వాత మొదటిసారి మత్స్యకార మహిళకు మండలిలో అవకాశం ఇచ్చారన్నారు. కాగా.. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సజ్జలతో పాటు డిప్యూటీ సీఎం రాజన్న దొర, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు హాజరయ్యారు.

## పోసానిపై పరువు నష్టం కేసు

- కోర్టుకు హాజరైన నారా లోకేశ్



మంగళగిరి, ఆగస్టు 18, (మనం న్యూస్): గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరయ్యారు. వైకాపా నేతలపై వేసిన పరువు నష్టం కేసులో తన వాంగ్మూలం ఇచ్చేందుకు ఆయన వచ్చారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళితో పాటు సింగలూరు శాంతిప్రస్పా లోకేశ్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. తాడికొండ మండలం కంతేరులో 14 ఎకరాల పొలాన్ని లోకేశ్ కొనుగోలు చేశారని పోసాని కృష్ణమురళి ఆరోపించారు. ఓ ఛానెల్ నిర్వహించిన చర్చలో సింగలూరు ప్రసాద్ కూడా ఆరోపణలు చేశారు. ఈ కేసుల్లో వీరిద్దరికీ న్యాయస్థానం ద్వారా నోటీసులు పంపినా స్పందించలేదని లోకేశ్ తెలిపారు.

### మంగళగిరిలో భారీ మెజారిటీతో గెలుస్తా..

వచ్చే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచే తాను పోటీ చేయనున్నట్లు లోకేశ్ తెలిపారు. మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈసారి మంగళగిరిలో భారీ మెజారిటీతో గెలిచేది తానేనని చెప్పారు. వైకాపా పాలనలో పరిశ్రమలేవీ రాష్ట్రానికి రావట్లేదు.. ఉన్నవి కూడా తరలిపోతున్నాయని విమర్శించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

- పోషకాహారం పంపిణీ తీరు అద్భుతం
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి

విజయవాడ, ఆగస్టు 18, (మనం న్యూస్): విజయవాడ లోని దర్శిపేట, అంబేద్కర్ కొలనీలో గల లంబాడీ పేటలో గల అంగన్వాడీ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు పరిశీలించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు ను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చైర్మన్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో గల అంగన్వాడీ కేంద్రాలకు మంచి పోషక విలువలు కలిగిన సమతుల్య పౌష్టిక ఆహారం అందిస్తున్నారని అన్నారు. అధికనిధులు కేటాయిస్తున్నరని నిరంతరం పర్యవేక్షణ బాధ్యతలను మహిళా పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతాయతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రానికి అందిస్తున్న సరుకులను నిశితంగా తేదీలను ,నాణ్యతను, పరిమాణంను పరిశీలించి సంతృప్తి చెందిన తరువాత మాత్రమే లబ్ధిదారులు కు పంపిణీ చేయాలని సూచించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, కేంద్రాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని, మౌళిక సదుపాయాలు అన్నీ ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రానికి వస్తున్నా చిన్నారులను,వారి తల్లి దండ్రులు ను కేంద్రాల నిర్వహణ పనితీరును గురుంచి ఆరా తీసి సంతృప్తి చెందారు. తరుచుగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి జాన్సన్,మహిళా పోలీస్ సిబ్బంది నాగమణి, రాణి పాల్గొన్నారు.

# నితీశ్ మంత్రాంగం ఫలించేనా?

- బీహార్‌లో ఎంతకాలం నిలవగరదన్నదే ప్రశ్న
- తేజస్వీ యాదవ్ ఎప్పటికైనా పక్కలో బల్లెమే

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : మోదీ ఉధృతిలో దెబ్బతిన్న అనేక పార్టీలకు నితీశ్ కుమార్ ఆశాదీపంగా కూడా కనపడవచ్చు. ఆయనపై వారసత్వ పాలనకు సంబంధించి కానీ, అవినీతికి సంబంధించి కానీ ఎలాంటి ఆరోపణలు లేవు. కనుక ఈడీ దాడులకు భయపడే అవకాశాలులేవు. ఈ క్రమంలో ఆయన కాంగ్రెస్‌కు చేరువయ్యి ఇండియా కూటమికి బీజం వేశారు. దానిని ఎందాక తీసుకుని వెళతారన్నది కూడా చూడాలి. దాదాపు రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పరిపాలనా అనుభవం ఉన్నది. అయినా నితీశ్ కుమార్ జాతీయ స్థాయిలో ప్రభంజనం సృష్టించగలిగిన ఛరిష్మా లేదు. ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో బిజెపి ఇప్పటికే అత్యధిక స్థాయిలో సీట్లు గెలుచుకుంది. మోడీపై వ్యతిరేకత ఉందని భావిస్తున్న క్రమంలో ఈ సీట్లు తగ్గే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ప్రతిపక్షం నేతలు భావిస్తున్నారు. బహుశా ఈ పరిణామాన్ని ఊహించి నందువల్లనేమో బిజెపి తెలంగాణ, ఒడిషా, పశ్చిమ బెంగాల్‌లలో తన ఉధృతి పెంచాలని నిర్ణయించినట్లు కనపడుతోంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్ పరిణామంచూసి దేశంలో చాలా మంది మోదీ వ్యతిరేకుల్లో సహజంగానే ఉత్సాహం కనిపిస్తోంది. మోదీకి వ్యతిరేకంగా, దేశంలో విపక్షాలను కూడగట్టుకోవడం అంత సులభం కాదు. ఇండియా కూటమిగా ఏర్పడ్డ నేతలు తెలుగు రాష్ట్రాలను విస్మరించారు. ఇక్కడి నుంచి ఇండియాలో ఇతరప్రాంతీయ పార్టీలకు చోటులేకుండా చేసుకున్నాయి. అందుకే నితీశ్ కుమార్ కావచ్చు..కేసీఆర్ కావచ్చు.. బలమైన శక్తిగా మోడీని నిలువరించ లేరన్నది సుస్పష్టం. ఇకపోతే నితీశ బిజెపి కూటమిని వీడి లాలూ కూటమితో జతకట్టడం వల్ల అవినీతి మరకలను అంటించుకున్నాడనే చెప్పాలి. బీహార్‌లో రాజకీయ పరిణామాలు బిజెపి ఎదుగుదలను పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చు. అక్కడ లాలూ అవినీతే అతిపెద్ద ప్రమాదకారిగా ఉంది. ఆయన తనయులు ఇప్పుడు మంత్రులు అయ్యారు ప్రభుత్వం పెత్తనం సాగిస్తున్నారు.వీరిని నితీశ్ కుమార్ కంట్రోల్ చేయలేక పోతున్నారని గతేడాదిగా చూస్తున్నాం. బిజెపి 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ కంటే ఎక్కువ సీట్లు సాధించిన తర్వాత నితీశ్ కుమార్ బలహీనుడయ్యారు. అయితే ఆర్జెడిని అక్కున చేర్చుకున్నంత మాత్రాన వారు రేపు నితీశ్‌కు ఎసరు పెట్టరన్న గ్యారెంటీ కూడా లేదు. ఎందుకంటే వారు వందకు చేరువలో సీట్లు కలిగి ఉన్నారు. తొలుత బిజెపితో తాడోపేడో తేల్చుకునేందుకే నితీశ్ ఎన్డీఏ నుంచి వైదొలగి ఆర్‌జెడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేశారనడంలో సందేహం లేదు. అయితే ఈ సఖ్యత ఎంతకాలం అన్నదే ప్రశ్న. లాలూ లాగానే లాలూ తనయులు కూడా బీహార్ తమదే అన్న భావనలో ఉన్నారు. ఇది తమ అడ్డా అన్న భావన వారిది. మా అమ్మా,నాన్నలు సీఎంలు కాగా తాము కాకపోతే ఎలా అన్నది తేజస్వీయాదవ్‌లో బలంగా ఉంది. నితీశ్‌ను దెబ్బకొట్టడంలో బిజెపి చేయబోయే పనిని తేజస్వీ యాదవ్ చేసినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. నితీశ్‌ను ఎగరగొట్టి ఆయనపార్టీని కలుపుకునే ప్రయత్నాలు చేస్తారనడంలో సందేహం లేదు. అయితే సమయం కోసం వేచి చూస్తారు.లాలూ ప్రసాద్ ఇందుకు ఎత్తులు వేస్తారని మరచి పోవద్దు. అలా కాకుంటే బిజెపి మద్దతు తీసుకుని అయినా తేజస్వీ యాదవ్ సీఎం కావడానికి ప్రయత్నించక మానడు. బిజెపి తనకు అనుకూలంగా, తన ప్రయోజనాలకు అనుగుణంగా ఎలాంటి చర్యలకైనా దిగుతుంది. నితీశ్ కుమార్ గతంలో మోడీకి వ్యతిరేకంగా వ్యవహరించిన విషయం గమనించాలి. నితీశ్‌ను తొక్కిపెట్టే ప్రయత్నం చేయడం వల్ల 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి అత్యధిక సీట్లు వచ్చాయి. మోదీ గతాన్ని అంత తేలిగ్గా మరిచిపోయే వ్యక్తి కాదు. బిహార్‌లో 2025 వరకు అసెంబ్లీ ఎన్నికలు లేవు కనుక నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి ఏమీ చేయలేకపోవచ్చనడానికి లేదు. ఆర్‌జెడికి యాదవ్, ముస్లింల బలమైన మద్దతు ఉన్నది. నితీశ్‌ను దెబ్బతీసేందుకు బిజెపి తేజస్వీ యాదవ్‌ను రెచ్చగొట్ట గలదు. రామ్‌మనోహర్ లోహియా శిష్యులులగా నితీశ్ కుమార్,లాలూప్రసాద్ యాదవ్‌లకు విద్యార్థి రాజకీయాల నుంచే కలిసి పనిచేసిన చరిత్ర ఉన్నది. ఇద్దరూ రాంమనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్ శిష్యులే.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

- తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు!



అమరావతి, హైదరాబాద్, ఆగస్టు 18, (మనం న్యూస్): 5 రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం శుక్రవారం నాటికి అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అల్పపీడన ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే కొన్ని చోట్ల వర్షాలు కురియగా.. ఆకాశం మొత్తం మేఘావృతం అయి ఉంది. ప్రస్తుతం రెండు రాష్ట్రాలపై అల్పపీడన మేఘాలు ఆవరించి ఉన్నాయి. అల్పపీడనం కారణంగా ఉత్తర కోస్తా, యానాంలలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయన్నారు. ఇక గుంటూరు, బాపట్ల, విజయనగరం, శ్రీకాకుళం, పల్నాడు, తూర్పు గోదావరి, కృష్ణా, కాకినాడ జిల్లాల్లో గురువారం తేలికపాటి వర్షాలు కురిశాయి. గుంటూరు జిల్లా రావెల ప్రాంతంలో 8 సెంమీ వర్షపాతం నమోదైంది. శుక్రవారం హైదరాబాద్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. దాంతో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది అలర్ట్ అయ్యారు. మరోవైపు నిర్మల్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, ములుగు, సిరిసిల్ల, మహబూబాబాద్, పెద్దపల్లి, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు పేర్కొన్నారు. లోతు ప్రాంతాల్లో వారు ఈ 2-3 రోజులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# విరాట్ విధ్వంసం.. సచిన్ 100వ సెంచరీ..

**ఆ 4 మ్యాచ్లు సూపరో సూపర్!**

హైదరాబాద్: ఆసియాకప్ 2023 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 12 రోజుల్లో ఈ మినీ ప్రపంచకప్పు తెరలేవనుంది. పాకిస్థాన్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఆసియాకప్ 2023 ఆగస్టు 30 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆసియా దేశాలన్నీ సన్నాహకాలు ప్రారంభించాయి. ఆగస్ట్ 23 నుంచి టీమిండియా బెంగళూరు వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించనుంది. ఈ టోర్నీ ముగిసిన వెంటనే భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనుండటంతో ఆసియా దేశాలన్నీ... ఆసియాకప్పు సన్నాహకంగా వాడుకోనున్నాయి. ఇప్పటికే ఆసియాకప్పు సంబంధించిన బజ్మొదలైంది. 39 ఏళ్ల చరిత్ర కలిగిన ఆసియాకప్లో ఎన్నో మ్యాచ్లు అభిమానుల మనసులను దోచుకున్నాయి. ముఖ్యంగా ఓ ఐదు మ్యాచ్లు ఇప్పటికీ మోస్ట్ మెమోరబుల్గా నిలిచిపోయాయి. వాటిపై ఓ లుక్కేద్దాం.

**1. విరాట్ కోహ్లి విధ్వంసం..**

పాకిస్తాన్తో 2012లో జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. 183 పరుగులు చేసి భారత్కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 339 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్యచేధనలో గౌతమ్ గంభీర్ డకౌటవ్వగా.. సచిన్తో కలిసి కోహ్లి చెలరేగాడు. అసాధారణ బ్యాటింగ్తో మరిచిపోలేని విజయాన్నందించాడు.



**2. సచిన్ 100వ సెంచరీ..**

ఆసియాకప్ 2012లో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు అందుకున్నాడు. బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో 114 పరుగులతో సచిన్ సత్తా చాటాడు. కానీ ఇతర బ్యాటర్లు విఫలమవడంతో టీమిండియా 289 పరుగులకే పరిమితమైంది. అనంతరం బంగ్లాదేశ్ అసాధారణ బ్యాటింగ్తో భారత్ను ఓడించింది. సచిన్ 100 సెంచరీ రికార్డుతో పాటు భారత్పై బంగ్లాదేశ్ విజయం సాధించడంతో ఈ మ్యాచ్ చరిత్రలో నిలిచిపోయింది.

**3. ఆఖరి బంతికి సిక్స్..**

భారత్తో జరిగిన 1986 ఆసియాకప్ ఫైనల్లో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ జావెద్ మియాందాద్ ఆఖరి బంతికి సిక్స్ బాది విజయాన్నందించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 236 పరుగులే చేసింది. సునీల్ గవాస్కర్ 92 పరుగులతో రాణించగా.. దిలిప్ వెంగ్సర్కార్(50) హాఫ్ సెంచరీతో రాణించాడు. లక్ష్యచేధనలో భారత బౌలర్లు చెలరేగడంతో పాక్ తడబడింది. కానీ టెర్రరిస్ట్ దావుద్ ఇబ్రహీం బామ్మర్ది అయిన జావెద్ మియాందాద్ అసాధారణ బ్యాటింగ్తో కడవరకు పోరాడాడు.

# గంభీర్ సంచలన నిర్ణయం..



**లక్నో సూపర్ జెయింట్స్కు భారీ షాక్..!**

ఐపీఎల్ ఫ్యాన్స్కు షాకింగ్ న్యూస్. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) మెంటార్ గౌతమ్ గంభీర్.. ఈ ఫ్రాంచైజీని వదిలేస్తున్నాడట. ఈ ఫ్రాంచైజీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఇటీవలే ఈ టీంను వదిలేశాడు. దీంతో అతని స్థానంలో ఆసీస్ మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ను లక్నో యాజమాన్యం తీసుకుంది. అలాగే తాజాగా మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ను తమ స్ట్రాటజిక్ కన్సల్టెంట్గా నియమించుకుంది. ఇలాంటి సమయంలో వచ్చే ఐపీఎల్కు ముందే గంభీర్ ఈ ఫ్రాంచైజీని వదిలేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కోచింగ్లో గంభీర్కు దక్కిన మొదటి పెద్ద జాబ్ ఎల్ఎస్జీ మెంటార్ అనే చెప్పాలి. 2022లో ఈ టీం జర్నీ మొదలైనప్పటి నుంచి గంభీర్.. లక్నో ఫ్రాంచైజీతోనే ఉన్నాడు. టీం కెప్టెన్ కేఎల్ రాహుల్ తదితరుల కంటే గంభీర్ ప్రెజెన్స్ ఈ టీంలో ఎక్కువగా కనిపించేది. ఆడిన రెండు ఐపీఎల్ సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంతో ఈ టీం ఫ్యాన్ బేస్ కూడా బాగా పెరిగింది. కానీ రెండు సార్లూ ఈ టీం ఫైనల్ చేరకుండానే వెనుతిరిగింది. ఇక తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం లక్నో టీం మేనేజ్మెంట్, గంభీర్ మధ్య పరిస్థితి బాగలేదని తెలుస్తోంది. దీంతో గంభీర్ కూడా ఈ ఫ్రాంచైజీని వదిలేసి వెళ్లిపోయే పరిస్థితి తలెత్తిందట. ఆండీ ఫ్లవర్ వెళ్లిపోయి నెల రోజులు తిరగకముందే గంభీర్ కూడా వెళ్లిపోవడానికి రెడీ అవడం ఆ టీం వాతావరణాన్ని ఇబ్బంది పెట్టేలా ఉందట. 'ఆండీ ఫ్లవర్ తర్వాత గౌతమ్ గంభీర్ ఈ ఐపీఎల్ ఫ్రాంచైజీని వదిలేస్తున్నాడు. ఈ విషయంలో ఇంతకు మించి ఏం చెప్పలేం' అని లక్నో టీంకు చెందిన ఒక వ్యక్తి తెలిపాడు. అంతేకాదు, ఇప్పుడు టీంతో చేరిన ఎమ్మెస్కే ప్రసాద్ తో గతంలో గంభీర్కు గొడవలు ఉన్నాయి. ఇది కూడా గంభీర్ నిష్క్రమణకు ఒక కారణం అయ్యుండొచ్చని తెలుస్తోంది.

# 277 కిలోమీటర్లు పరుగెత్తిన కోహ్లి!

హైదరాబాద్: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి అంతర్జాతీయ క్రికెటర్గా 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. సరిగ్గా పదిహేను ఏళ్ల క్రితం ఇదే రోజు(2008 ఆగస్టు 18) శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్తో అంతర్జాతీయ క్రికెట్లోకి కోహ్లి ఎంట్రీ ఇచ్చాడు. అప్పటికే అండర్ 19 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కోహ్లి.. అరంగేట్ర మ్యాచ్లో 12 పరుగులు మాత్రమే చేసి దారుణంగా విఫలమయ్యాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ గాయపడటంతో ఓపెనర్గా బరిలోకి దిగిన కోహ్లి అభిమానుల అంచనాలను అందుకోలేకపోయాడు. దాంతో అతనిపై విమర్శల వర్షం కురిసింది. ఆ సిరీస్లో వరుసగా మూడు మ్యాచ్లో విఫలమైన అతను.. నాలుగో మ్యాచ్లో కీలక హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఆ తర్వాత సీనియర్ ఆటగాళ్ల గైర్హాజరీలో ఆడుతూ జట్టులో కొనసాగాడు. 2009లో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో గాయం కారణంగా యువరాజ్ సింగ్ తప్పుకోవడంతో కోహ్లికి తుది జట్టులో చోటు దక్కింది. ఆ మ్యాచ్లో గౌతమ్ గంభీర్తో కలిసి అసాధారణ బ్యాటింగ్ చేసిన కోహ్లి.. కెరీర్లో తొలి శతకాన్ని అందుకున్నాడు. అతని ఆటకు ముగ్ధుడైన గంభీర్.. ఈ మ్యాచ్లో తనకు వచ్చిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాన్ని కోహ్లికి అందజేశాడు. ఆ క్షణం నుంచి కోహ్లికి తిరుగులేదు. మైదానంలో కాస్త దూకుడుగా ఉంటూ విమర్శలపాలైనా.. 2012 తర్వాత కొత్త కోహ్లిని తలపించాడు. పూర్తిగా ఫిట్నెస్పై ఫోకస్ పెట్టిన కోహ్లి.. భారత జట్టులో ఫిట్నెస్ విప్లవాన్ని తీసుకొచ్చాడు.



# తెలుగోడికి అన్యాయమే!

హైదరాబాద్: ఆసియాకప్ 2023 ఆడే టీమిండియాపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఓవైపు సీనియర్ ఆటగాళ్ల గాయాలు.. మరోవైపు యువ ఆటగాళ్ల నుభవరాహిత్యం.. ఇంకోవైపు లెఫ్ట్ రైట్ కాంబినేషన్..టీమిండియా మేనేజ్మెంట్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. సీనియర్ ఆటగాళ్లు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా తీవ్ర గాయాలతో చాలా రోజులుగా టీమిండియాకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే.రోడ్డు ప్రమాదానికి గురైన రిషభ్ పంత్ పూర్తిగా కోలుకోకపోగా.. జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీకి సిద్ధమయ్యాడు. మరికొద్దిసేపట్లో ఐర్లాండ్తో జరిగే తొలి టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఫిట్నెస్పై రోజుకో వార్త హల్చల్ చేస్తోంది. ఈ ఇద్దరు ఇంకా కోలుకోలేదని, ఆసియాకప్ బరిలోకి దిగరని ఇన్నాళ్లు ప్రచారం జరగగా.. అంతలోనే ఈ ఇద్దరు ఫిట్ అయ్యారని మరో వార్త బయటకు వచ్చింది.అయ్యర్ ఫిట్నెస్పై అనుమానాలున్నా.. రాహుల్ బరిలోకి దిగుతాడనే ప్రచారం జరుగుతోంది. మరో వైపు సీనియర్ ఆటగాళ్లు మాత్రం ఈ ఇద్దర్నీ పక్కనపెట్టాలని సూచించారు. చాలా రోజులుగా జట్టుకు దూరంగా ఉండి.. గాయాల నుంచి ఇప్పుడే కోలుకున్న ఈ ఇద్దరి కన్నా సత్తా చాటుతున్న యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా లెఫ్టాండర్ అయిన తిలక్ వర్మకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. టీమిండియా నాలుగో స్థానానికి అతను సరైనోడని, యువరాజ్ సింగ్ లోటు తీర్చగలడని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా టాపార్డర్ బ్యాటర్లంతా రైట్ హ్యాండ్ బ్యాటర్లేనని.. టాప్-3లో ఒక్కరైనా లెఫ్టాండర్ ఉంటే ప్రత్యర్థి బౌలర్లు ఇబ్బంది పడతారని సూచిస్తున్నారు.కానీ టీమ్మేనేజ్మెంట్ మాత్రం ఈ సూచనలను బేఖాతరు చేసినట్లు తెలుస్తోంది. శ్రేయస్ అయ్యర్ అందుబాటులో లేకుంటే సూర్యకుమార్ యాదవ్ను తీసుకోవాలనుకుంటోంది.



మామన్నన్ సక్సెస్ మీట్లో స్పెషల్

# అట్రాక్షన్గా కీర్తి సురేశ్..

ఉదయనిధి స్టాలిన్, లెజెండరీ కమెడియన్ వడివేలు లీడ్ రోల్స్లో నటించిన చిత్రం మామన్నన్. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో డైరెక్టర్ మారి సెల్వరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ ఫీమేల్ లీడ్ రోల్లో నటించింది. జూన్లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగులో కూడా విడుదల కాగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మామన్నన్ మేకర్స్ నిర్వహించిన 50 డేస్ సెలబ్రేషన్స్లో కీర్తిసురేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీబ్రాను పోలిన చారలతో డిజైన్ చేయబడ్డ చీరకట్టులో ఈవెంట్కే స్పెషల్ అట్రాక్షన్గా నిలిచింది. అందానికే అసూయ పుట్టేలా కనిపిస్తున్న మహానటి ట్రెడిషనల్ లుక్ నెట్టింటిని షేక్ చేస్తోంది. మామన్నన్ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటించగా.. తన యాక్టింగ్తో సినిమా సక్సెస్లో కీలక పాత్ర పోషించాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్పై ఎం షెంగబాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మించారు. ఈ మూవీకి ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు.

మనం సినిమా manamcinema

మంచు విష్ణు వంద కోట్ల

# సినిమా షురూ..!

తెలుగు సినిమా ఒక పుస్తకమైతే అందులో మోహన్ బాబుకి ఓ పేజీ ఖచ్చితంగా ఉంటుంది. నటుడిగా, నిర్మాతగా టాలీవుడ్ ప్రస్థానంలో ఆయనొక శిఖరం. ఇప్పటికిప్పుడు టాలీవుడ్ బెస్ట్ పర్ఫార్మర్ల లిస్ట్ తీస్తే అందులో మోహన్బాబు పేరు ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. అంతటి మేటి నటుడి వారసులుగా ఎంట్రీ ఇచ్చిన విష్ణు, మనోజ్లు మాత్రం అనుకున్న స్థాయిలో నిలదొక్కుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మనోజ్ సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చినా.. విష్ణు మట్టుకు ఎప్పటికప్పుడు కొత్త సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తూనే ఉన్నాడు. ఇటీవలే విష్ణు నటించిన జిన్నా విడుదలై మంచి రివ్యూస్ తెచ్చుకు ంది. కానీ కమర్షియల్గా భారీ ఫ్లాప్ను మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు విష్ణు మార్కెట్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇలాంటి టైమ్లో విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ను మొదలు పెట్టాడు. ఏన్నో ఏళ్లుగా కలలు కంటున్న కన్నప్ప సినిమాను శుక్రవారం అధికారికంగా లాంచ్ చేశాడు. సాక్షాత్తు శివుడు సన్నిధైన శ్రీకాళహస్తిలో పూజా కార్యక్రమాలతో ఘనంగా సినిమాను ప్రారంభించారు. మహాభారతం టెలివిజన్ షోకు దర్శకత్వం వహించిన ముకేష్ కుమార్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమా గ్రాండియర్ స్కేల్లో దాదాపు వంద కోట్ల భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న సమాచారం. మైథలాజికల్ కాన్సెప్ట్తో వస్తున్న ఈ సినిమాను మోహన్బాబు నిర్మిస్తున్నాడు. పరచూరి గోపాలకృష్ణ, సాయిమాధవ్ బుర్ర, తోట ప్రసాద్ వంటి మేటి రచయితలు ఈ సినిమాకు పని చేస్తున్నారు. విజువల్స్ పరంగానూ, టెక్నికల్ పరంగానూ ఈ సినిమాను హై స్టాండర్స్లో రూపొందిస్తున్నారట. ఈ సినిమాలో భక్త కన్నప్ప గొప్పతాన్ని ఈ తరానికి చూపించబోతున్నారట. శ్రీవిష్ణుకు జోడీగా టైగర్ నాగేశ్వరరావు బ్యూటీ నుపూర్ సనన్ నటిస్తుంది. మణిశర్మ, స్టీఫెన్ దేవాసి వంటి స్టార్ క్రూ ఈ సినిమాలో భాగం కానుంది. వీలైనంత త్వరగా షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది సినిమాను రిలీజ్ చేయాలని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తుంది.



# దానికి ఓకే అంటే ఛాన్స్ ఇస్తా అన్నాడు : రెజీనా

చెన్నై సొగసరి రెజీనా కసాండ్రాకు తెలుగులోనూ మంచి పాపులారిటే ఉంది. కొత్త జంట, పవర్, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ ఇలా ఒక దశలో బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టింది. అయితే ఈ అమ్మడి క్రేజ్ టైర్2 హీరోల వరకే పరిమితమైంది. దగ్గరదగ్గరిగా రెండు దశాబ్దాల పాటుగా ఇండస్ట్రీలో ఉంటున్న ఒక్క స్టార్ హీరోతో కూడా ఈ బ్యూటీ జత కట్టలేకపోయింది. అయితే మిడ్ రేంజ్ హీరోలకు మాత్రం మంచి ఆప్షన్గా మారింది. ఈ మధ్య కాలంలో తెలుగులో అడపదడపాగా సినిమాలు చేస్తుంది కానీ.. తమిళంలో మాత్రం వరుస ప్రాజెక్టులతో తీరిక లేకుండా గడుపుతుంది. ఇక ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సైతం క్యాస్టింగ్ కౌచ్కు గురయ్యానని పేర్కొంది. ఇండస్ట్రీకి వచ్చిన మొదట్లో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఓ వ్యక్తి కాల్ చేసి అడ్జెస్ట్మెంట్కు ఓకే అంటే ఛాన్స్ ఇస్తా. ఆ వెంటనే షూటింగ్ కూడా మొదలుపెడదాం అని అన్నట్లు రెజీనా చెప్పింది. అయితే అప్పుడు తనకు అడ్జెస్ట్మెంట్ అంటే ఎంటో తెలీదని, తన మేనేజర్ను అడిగితే అసలు విషయం చెప్పాడని వెల్లడించింది. ఇది జరిగి పది సంవత్స రాలైందని, మళ్లీ అలాంటి అనుభవం ఎప్పుడూ తనకు ఎదురు కాలేదని రెజీనా చెప్పుకొ చ్చింది. ఇక ప్రస్తుతం రెజీనా ఓ వైపు సినిమాలు, మరోవైపు వెబ్ సిరీస్లతో బిజీ బిజీగా గడుపుతుంది. ఇటీవలే ఈ బ్యూటీ నటించిన శాకినీ డాకినీ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో మ్యాగీ అంటూ ఈ అమ్మడు చేసిన కామెంట్స్ టాలీవుడ్లో పెద్ద ఎత్తున వైరల్ అయింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.